# <u>సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.21-02-2017 మంగళవారం ఉదయం గం.10.30 ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ i/c.,
విజయవాడ, తేది: 13-02-2017. విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎ జెం డా</u>

1/455- ది.25-11-2016న శుక్రవారం జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపర్చుట గురించి.

2/456- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లు మరియు కో-ఆప్షన్ మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/457- ధరఖాస్తుదారులు శ్రీమతి పోలిశెట్టి కోకిలాంబ, భర్త: నాగ మల్లేశ్వరరావు మరియు శ్రీ పోలిశెట్టి నాగ మల్లేశ్వర రావు, తండ్రి: రఘుపతి తమ ధరఖాస్తులో భవానీపురంలోని ఆర్.ఎస్.నెం.43/3 సమీప డోర్ నెం.76-1/1, ప్లాటు నెం.1, ఫేజ్-2, హౌసింగ్ బోర్డులోని మొత్తం797.93 చ.మీ.ల స్థలమును పబ్లిక్ మరియు సెమీ పబ్లిక్ (స్కూల్ జోన్) ఉపయోగం నుండి నివాస ఉపయోగమునకు భూమి వినియోగమార్పిడి చేయవలసినదిగా కోరివున్నారు.

అందుపై సదరు యజమానులు శ్రీమతి పోలిశెట్టి కోకిలాంబ, భర్త: నాగ మల్లేశ్వరరావు మరియు శ్రీ పోలిశెట్టి నాగ మల్లేశ్వర రావు, తండ్రి: రఘుపతి వారికి సర్వే నెం.49/3 నందు 797.93 చ.మీ స్థలము కలదనియు, సదరు భూమి విజయవాడ జోనల్ డెవలప్మెంట్ ప్లాను ప్రకారము నివాస వినియోగ జోన్‌గా సదరు స్థలము ఎ.పి.హెచ్.బి. లే-అవుట్ ఎల్.పి.నెం.25/2006 ప్రకారము ఎ.పి.హౌసింగ్ బోర్డు వారి స్థలముగా నమోదు చేసి యున్నారనియు, సదరు భూమి షరీఫ్ మరియు రషీద్ హుస్సేన్, తండ్రి: అసదుల్లా హుస్సేన్ వారికి డాక్యుమెంటు నెం.1843/1997 ద్వారా ఎ.పి.హౌసింగ్ బోర్డు వారి ద్వారా కొనుగోలు చేసియున్నారనియు, వారి నుండి సదరు అర్జీదారులకు డాక్యుమెంటు నెం.4143/2002, ది.31-5-2002 ద్వారా రిజిష్టర్ అయివున్నదనియు తెలియజేయడమైనది. సదరు భూమిని హౌసింగ్ బోర్డు వారి నుండి పబ్లిక్ మరియు సెమీ పబ్లిక్ (స్కూల్ జోన్) వినియోగము కొరకు కొనియున్నందున భూ వినియోగ మార్పిడి కొరకు అర్జీదారులు అర్జీని దాఖలు చేసుకొనియున్నారని తెలియజేయడమైనది.

సదరు అంశముపై తెలియజేయునది సదరు స్థలము ఎ.పి.హెచ్.బి. లే-అవుట్ ఎల్.పి.నెం.25/2006 ప్రకారము ఎ.పి.హౌసింగ్ బోర్డు వారు అర్జీదారులు దాఖలు చేసిన స్థలమును కేవలము పబ్లిక్ మరియు సెమీ పబ్లిక్ (స్కూల్ జోన్) వినియోగము కొరకు వినియోగించుకొను నిమిత్తము కేటాయించుట జరిగినది.

కావున అర్జీదారులు కోరిన అంశమును పరిశీలనార్థము మరియు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి1-103908/2016)

*(కౌన్సిల్ వారి తీర్మానము నెం.242, తేది: 23-09-2016 మరియు తీర్మానము నెం.352, తేది: 25-11-2016 లందు వాయిదా వేయడమైనది)*

4/458- విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యానవన శాఖ నందు సర్కిల్-I, II మరియు III పరిధిలో గల గ్రీన్ బెల్ట్, సెంట్రల్ డివైడర్లు మరియు ఇతర గ్రీనరీలకు వాటరింగ్ చేయుటకుగాను 5 వాటర్ ట్యాంకులు అవసరము. టెండర్ ద్వారా వాటర్ ట్యాంకర్లను సప్లై చేయు కాంట్రాక్టర్ శ్రీ సిహెచ్.రాంబాబు గారికి రూ.33,12,000/-లు చెల్లించు పద్ధతిపై ఒక సంవత్సరమునకు లీజు కేటాయించబడినది. ప్రస్తుత లీజు కాలము ది.6-11-2016తో ముగియుచున్నది. పుష్కరముల సందర్భంగా నగర పరిధిలో నూతనముగా సెంట్రల్ డివైడర్లు, కెనాల్ ఫ్రంట్ పార్కులు, గ్రీన్ బెల్టులు మరియు స్క్రాప్ పార్క్ మొదలగునవి అభివృద్ధి చేయుట జరిగినది. కావున ప్రస్తుతం ఉన్న 5 ట్యాంకర్లకు అదనముగా 3 సర్కిల్స్‌కు మరియొక 3 ట్యాంకర్లు అవసరమగును. కావున మరియొక సంవత్సరమునకు అనగా 8 వాటర్ ట్యాంకర్లు 4000 లీటర్లు కెపాసిటీతో సప్లై చేయుటకు టెండర్లు పిలుచుటకుగాను 2015-16 S.S. రేట్ల ప్రకారం ఈ క్రింది విధముగా అంచనాలు తయారు చేయడమైనది.

| *Rate Per Trip* | *8 Trips per day per tanker* | *Amount for 8 Tankers per day* | *Amount for 8 Tankers per Month* | *Amount for 8 tankers per year* |
|---|---|---|---|---|
| Rs.234.75 | Rs.1,878/- | Rs.15,024/- | Rs.4,50,720/- | Rs.54,08,640/- |

కావున, నగర పరిధిలో గ్రీనరీని సంరక్షించుటకుగాను 8 వాటర్ ట్యాంకర్లతో రోజునకు ఒక్కొక్క ట్యాంకరు ద్వారా 8 ట్రిప్స్ నీటి సరఫరా చేయుటకుగాను ఒక సంవత్సర కాలమునకు రూ.54,08,640/-లు చెల్లించు పద్ధతిపై టెండర్లు పిలుచుటకుగాను కౌన్సిల్ వారి అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన ఆమోదం కొరకు సమర్పించడమైనది. (Rc.H1-152277/16)

*(కౌన్సిల్ వారి తీర్మానము నెం.357, తేది: 25-11-2016 నందు వాయిదా వేయడమైనది)*

5/459- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన **తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రము** ఇటీవల కాలములో షుమారు రూ.7 కోట్ల వ్యయముతో 705 Seating Capacity, Latest LED Atlantas, Parcans Lighting, Bosh Electro Voice Sound System లతో ఆధునీకరించటమైనది.

తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రము నిర్వహణ కొరకు అమలుపరచు బైలాస్‌ను, నిబంధనలను తయారు చేసిన వాటిని పరిశీలించుటకున్నూ వసూలు చేయవలసిన టారిఫ్, యితర ఛార్జీలను ప్రతిపాదనలుగా నివేదిక సమర్పించు నిమిత్తము ఈ క్రింద తెలిపిన నగరపాలక సంస్థ అధికారులతో కమిటీని ఏర్పాటు చేసినారు.

1) అడిషనల్ కమీషనరు (జనరల్) - ఛైర్మన్
2) అడిషనల్ కమీషనరు (ప్రాజెక్ట్స్) - మెంబరు
3) ఛీఫ్ ఇంజనీర్ - మెంబరు
4) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II (WD) - మెంబరు
5) ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ - మెంబరు
6) ఛీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ - మెంబరు
7) ఎస్టేట్ ఆఫీసర్ - మెంబరు & కన్వీనర్

పైన తెలియజేయబడిన సభ్యులు గల కమిటీ వారు సమర్పించిన నివేదిక ఆధారముగా తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రము విద్యుత్ ఛార్జీలు మరియు నిర్వహణ వ్యయము గణనీయముగా పెరిగియున్నందున సదరు ప్రాంగణమును ఉన్నత ప్రమాణములతో నిర్వహించుటకు ఆదాయవనరులను సమకూర్చుకొనవలసిన ఆవశ్యకత ఉన్నదనియూ తెలియజేసినారు.

## Monthly Expenditure:

An amount of Rs.7 Crores incurred towards renovation of Thummalapalli Kshetrayya Kalakshetram –

| | | |
|---|---|---|
| Interest on expenditure @ 1% per month | | = Rs. 7,00,000. |
| Site Cost Rs.20 Crores and interest on site cost @ 0.50% per month | | = Rs.10,00,000. |
| Establishment expenditure per month | | = Rs. 7,00,000. |
| | A) | = Rs.24,00,000. |
| Maintenance of expenditure | B) | = Rs.24,00,000 |
| | A + B | = Rs.48,00,000. |

Tariff per day = Rs.48,00,000 / 30 days = Rs.1,60,000

విజయవాడ నగరములోని ప్రధానమైన ఫంక్షన్ హాలు మరియు ఆడిటోరియం రేట్లను మరియు హైదరాబాద్ రవీంద్రభారతీలోని రేటులను పరిగణనలోనికి తీసుకొని, కూలంకషంగా పరిశీలించి ప్రజలకు అందుబాటులో వుంచుటకు ఈ క్రింద తెలిపిన విధముగా తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రము టారిఫ్‌లను ఒక్క రోజు క్రింద ఆడిటోరియంను కేటాయించుటకు ప్రతిపాదించడమైనది.

| వ. నెం. | కార్యక్రమము యొక్క కేటగిరి | ఒక రోజుకు ప్రతిపాదిత టారిఫ్ రూ. | రిమార్కులు |
|---|---|---|---|
| 1 | సాంస్కృతిక కార్యక్రమాలు (గ్రీన్ రూమ్స్‌తో పాటు) ఒకరోజు | 50,000 | |
| 2 | ప్రభుత్వ సమావేశములు & కార్యక్రమములు | 70,000 | |
| 3 | వ్యాపారపరమైన కార్యక్రమాలు | 1,20,000 | |
| 4 | సెక్యూరిటీ డిపాజిట్ (Advance Payment) | 40,000 | కార్యక్రమము పూర్తి అయినప్పుడు తిరిగి చెల్లించబడును. |
| 5 | శానిటేషన్ ఛార్జీలు | 5,000 | అన్ని కార్యక్రమములకు వసూలు చేయబడును. |
| 6 | కళాక్షేత్రము నందు ఏదైన తినుబండారములు గాని, కూల్ డ్రింక్స్ గాని సప్లై చేసిన యెడల ప్రత్యేక శానిటేషన్ ఛార్జీలు వసూలు చేయుట జరుగును. | 10,000 | తినుబండారముల వివరములను ఆఫీసుకు ముందుగా తెలియజేసి అనుమతి పొందవలెను. |

తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రము మెయింటెనెన్స్ మరియు శానిటేషన్ నిర్వహించుటకు టెండర్లు ద్వారా నిర్వహణ అనుభవము గల సంస్థలు / ఏజెన్సీలను ఆహ్వానించిన యెడల, ఎవ్వరైతే తక్కువ మొత్తము కోట్‌చేసి ముందుకు వచ్చిన వారికి లీజు మంజూరు చేయుటకు కౌన్సిల్ వారి అనుమతి కోరటమైనది.

తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రము బైలాస్‌ను (Annexure-I) అనుసరించి, నిబంధనలను (Annexure-II) అమలుపరుస్తూ, వివిధ కార్యక్రమములకు కేటాయింపుచేసి టారిఫ్‌లను, ఛార్జీలను వసూలు చేయుటకు కౌన్సిల్ వారి పరిశీలనార్ధము మరియు నిర్ణయము కొరకు ఆఫీసు వారి సూచన చదవటమైనది.

(Rc.N4-152541/2014)

*(కౌన్సిల్ వారి తీర్మానము నెం.445, తేది: 25-11-2016 నందు వాయిదా వేయడమైనది)*

6/460- భారత ప్రభుత్వం వారు దేశంలో 60 నగరములను సోలార్ నగరములుగా తీర్చిదిద్దుటకు సాంప్రదాయేతర ఇంధన వనరుల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వ డైరక్టర్ వారి లేఖ నెంబర్ 40/09/2008/UICA(SE), తేది: 8-2-2011 నందు విజయవాడను సోలార్ నగరముగా అభివృద్ధి చేయుటకు గుర్తించినట్లుగా తెలియపరచినారు. సోలార్ నగర అభివృద్ధి కార్యక్రమములను పర్యవేక్షించుటకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు నెడ్ క్యాప్ సంస్థను నోడల్ ఏజెన్సీగా నియమించినారు.

సోలార్ నగరం అభివృద్ధికి సంబంధించిన కార్యాచరణలో భాగంగా ముందుగా నగరపాలక సంస్థకు సంబంధించిన 5 ప్రదేశముల యందు ఒక్కొక్కటి 100 KW సామర్ధ్యం గల సోలార్ సిస్టమ్స్‌ను నెట్ మీటరింగ్ పద్ధతిని ఏర్పాటు చేసి నిర్వహించుట జరుగుచున్నది.

మరలా, జిల్లా మేనేజరు నెడ్ క్యాప్, కృష్ణాజిల్లా, విజయవాడ వారి లేఖ NEDCAP/VJA/SOLAR, తేది: 6-11-15 ద్వారా గవర్నమెంటు ఆఫీసు భవనముల పై కప్పుల నందు సోలార్ సిస్టమ్స్‌ను నెట్ మీటర్ పద్ధతిని ఏర్పాటు చేయుటకు మరియు గ్రిడ్ అనుసంధానమునకు అనుకూలంగా ఉండు ప్రదేశముల వివరములను తెలియపరచవలసినదిగా కోరియున్నారు.

తదుపరి, వైస్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరక్టర్, నెడ్ క్యాప్, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి లేఖ నెం.NEDCAP/OSD/64/Govt.buildings/2016, తేది: 28-4-2016 ద్వారా సూపరింటెండింగ్ ఇంజనీరు - విజయవాడ నగరపాలక సంస్థ, సూపరింటెండింగ్ ఇంజనీరు - APSPDCL మరియు జిల్లా మేనేజరు నెడ్ క్యాప్ వారిని కమిటీగా ఏర్పాటు చేస్తూ, సాధ్యా సాధ్యముల నివేదిక కోరినారు. ఆ కమిటీ నివేదిక ప్రకారం విజయవాడ నగరపాలక సంస్థ నందు గల వివిధ ఆఫీసు బిల్డింగ్స్, స్కూల్స్, కాంప్లెక్సులు, స్టేడియంతో కలిపి 19 ప్రదేశములలో భవనముల పై కప్పు భాగము నందు సోలార్ సిస్టమ్స్ ఏర్పాటు చేయుటకు అనుకూలమైనవిగా నివేదిక నెడ్ క్యాప్ సంస్థ, హైదరాబాద్ వారికి సమర్పించడమైనది. ఈ యొక్క 19 ప్రదేశములలో 206 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అవకాశము కలదని నిర్ధారించారు.

ఆపై, జిల్లా మేనేజర్, నెడ్ క్యాప్, కృష్ణా జిల్లా వారు కమిటీ నివేదించిన 19 ప్రదేశములలో 2.06 MW సోలార్ విద్యుత్ సిస్టమ్స్ ఏర్పాటు చేయు ప్రాజెక్ట్ వివరములు ఈ క్రింది విధముగా తెలియపరచినారు.

- ప్రాజెక్ట్ అంచనా రూ.14.45 కోట్లు. అందులో రాష్ట్ర ప్రభుత్వం యొక్క సబ్సిడీ - రూ.3.09 కోట్లు. పవర్ ఉత్పత్తిదారుని పెట్టుబడి రూ.10.91 కోట్లుగా తెలియపరచినారు. దీనిని రెస్కో (రెనవబుల్ ఎనర్జీ సర్వీస్ కంపెనీ) ద్వారా అమలుపరచును.
- నగరపాలక సంస్థ ద్వారా ఏ విధమైన పెట్టుబడి అవసరం లేదు.
- సోలార్ ప్రాజెక్ట్ కాలపరిమితి 25 సం.లు.
- నెలవారీ సోలార్ ద్వారా ఉత్పత్తి అగు విద్యుత్తు రమారమి రూ.3,00,000 KWHr.
- సోలార్ ప్రాజెక్ట్ 25 సం.ల కాలపరిమితి వరకు విద్యుత్ ఉత్పత్తిదారునికి వినియోగించు ప్రతి యూనిట్‌కి స్థిరముగా చెల్లించునది రూ.6.40 పై.
- ప్రాజెక్ట్ ప్రోత్సాహక మొత్తం రూ.3.70 కోట్లు నగరపాలక సంస్థకు అదనముగా వచ్చు అవకాశం కలదని తెలియపరచినారు.
- 25 సం. కాలపరిమితి నందు సోలార్ ప్రాజెక్ట్ ద్వారా రమారమి 60 కోట్లు వరకు ఆదాయమగుటకు అవకాశమున్నది.

- ❖ సోలార్ ప్రాజెక్ట్ ద్వారా ఉత్పత్తి అగు విద్యుత్ వలన నెలకు రమారమి రూ.20.00 లక్షల వరకు నగరపాలక సంస్థకు ఆదాయమగుటకు అవకాశమున్నది.
- ❖ సోలార్ ప్రాజెక్ట్ కాల పరిమితి యందు పర్యావరణ కాలుష్యములను తగ్గించవచ్చును.

| | | |
|---|---|---|
| కార్బన్ డై ఆక్సైడ్ | -- | 92700 టన్నులు |
| నైట్రస్ | -- | 772.50 టన్నులు |
| గాలిలో తేలియాడు కణములు (SPM) | -- | 1157.00 టన్నులు |

- ❖ ఈ పథకం ఆంధ్రప్రదేశ్ సోలార్ నెట్ మీటరింగ్ విధానం ద్వారా అమలుపరచబడును.
- ❖ సోలార్ ద్వారా ఉత్పత్తి యగు విద్యుత్‌ను అవసరానికి వినియోగించుకొనగా, మిగులు విద్యుత్తును APSPDCL వారికి నెట్ మీటరింగ్ ద్వారా అమ్మబడును. ఈ ప్రాజెక్టును రెస్కో పద్ధతిన ఏర్పాటు చేసి, ఉత్పత్తి అయిన సౌర విద్యుత్‌కు యూనిట్‌కు రూ.6.40 చొప్పున నెలవారీ పద్ధతిన 25 సంవత్సరములు వి.ఎమ్.సి. వారు బిడ్డర్‌కు చెల్లించుటకు సమ్మతి అయినచో అగ్రిమెంట్ అవ్వవలసినదిగా లేఖ నెం.NEDCAP/VJA/Net-Metering/2016-17/3223, తేది: 6-11-15 నందు జిల్లా మేనేజర్, నెడ్ క్యాప్, కృష్ణాజిల్లా వారు కోరియున్నారు. అందుపై ఈ ఆఫీసు లేఖ నెం.Rc.E3-152218/2015, తేది: 14-12-2016 ద్వారా వైస్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరక్టర్, నెడ్ క్యాప్, ఆంధ్రప్రదేశ్ వారికి సోలార్ ప్లాంట్లు 19 ప్రదేశములలో మొత్తం 2.06 మెగా వాట్లు ఏర్పాటు చేయుటకు తెలియజేయుట జరిగినది.

విజయవాడ నగరపాలక సంస్థ యొక్క గుర్తింపబడిన భవనముల పై కప్పు భాగముల యందు సోలార్ విద్యుత్ ఉత్పత్తిని నెట్ మీటరింగ్ విధానము ద్వారా యూనిట్ ఒక్కింటికి రూ.6.40పై చొప్పున 25 సంవత్సరములు రెస్కో ద్వారా, పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యొక్క సాంప్రదాయేతర ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ వారిచే ఎంపిక చేయబడిన ఉత్పత్తిదారునితో ఒప్పందం చేయుటకు పై విషయములు కౌన్సిల్ వారి తగు నిర్ణయం కొరకు ముందుంచడమైనది.
(Rc.E3-152218/2015)

7/461- అమరావతి మెట్రో రైల్ కార్పోరేషన్ లిమిటెడ్ వారు ఆంధ్రప్రదేశ్ రాజధాని అయిన అమరావతి వెంబడి విజయవాడ నగర పరిధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మెట్రో రైల్ ఏర్పాటు చేయుటకు ఆమోదించియున్నారు. అందులో భాగంగా నగర పరిధిలోని బందరు రోడ్డును మెట్రో కారిడార్ 1 గాను, ఏలూరు రోడ్డును మెట్రో కారిడార్ 2 గాను విభజించియున్నారు. మెట్రో రైల్ మార్గమునకు అడ్డుగా ఉన్న సెంట్రల్ డివైడర్ విద్యుత్ దీపముల స్తంభములను తొలగించవలసినదిగా మరియు వాటిని మెట్రో మార్గమునకు అడ్డు లేకుండా రోడ్డుకిరువైపులా ఏర్పాటు చేయుటకు అగు అంచనాలను తెలియచేయవలసినదిగా ప్రాజెక్ట్ పర్యవేక్షణ చేయుచున్న ఢిల్లీ మెట్రో కార్పోరేషన్ వారి లేఖ నెం.SPI/Electrical Utility, ది.5-10-16 నందు కోరియున్నారు. అందుపై మెట్రో కారిడార్ 1 మరియు 2 లలో ప్రస్తుతం ఉన్న ఎలక్ట్రికల్ వీధి దీపముల స్తంభములను తొలగించి రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేయుటకు క్షేత్ర స్థాయీ పరిశీలన చేసి, పాత మరియు అదనముగా కావలసిన ఎలక్ట్రికల్ పోల్స్‌తో ఈ క్రింద ఉదహరింపబడిన పనులకు అంచనాలు తయారు

చేయడమైనది.

**మెట్రో కారిడార్ 1 : (బందరు రోడ్డు)**

| | |
|---|---|
| 1) ఆటోనగర్ చెక్ పోస్టు నుంచి బెంజి సర్కిల్ వరకు డివైడర్ మధ్యభాగంలో గల వీధి దీపముల స్తంభములు తొలగించుట మరియు వాటిని రోడ్డు కిరువైపులా ఏర్పాటు చేయుటకు అంచనాలు. | రూ.196.00 లక్షలు |

| | |
|---|---|
| 1) బెంజి సర్కిల్ నుంచి పండిట్ నెహ్రూ బస్టాండ్ వరకు వయా గవర్నర్‌పేట-2 డిపో వరకు డివైడర్ మధ్య భాగంలో గల వీధి దీపముల స్తంభములు తొలగించుట మరియు వాటిని రోడ్డుకిరువైపులా ఏర్పాటు చేయుటకు అంచనాలు. | రూ.149.00 లక్షలు |

**మెట్రో కారిడార్ 2 : (ఏలూరు రోడ్డు)**

| | |
|---|---|
| 1) నిడమానూరు జంక్షన్ నుంచి రామవరప్పాడు రింగ్ వరకు డివైడర్ మధ్యభాగంలో గల విద్యుత్ దీపముల స్తంభములు తొలగించుట మరియు వాటిని రోడ్డు కిరువైపులా ఏర్పాటు చేయుటకు అంచనాలు. | రూ.185.00 లక్షలు |

| | |
|---|---|
| 1) రైల్వే స్టేషన్ నుంచి గుణదల పవర్ స్టేషన్ వరకు డివైడర్ మధ్య భాగంలో గల విద్యుత్ దీపముల స్తంభములు తొలగించుట మరియు వాటిని రోడ్డు కిరువైపులా ఏర్పాటు చేయుటకు అంచనాలు. | రూ.167.00 లక్షలు |

పైన తెలియపరచబడిన అంచనాలకు పరిపాలనా ఆమోదం కొరకు ప్రిన్సిపల్ సెక్రటరీ, ఎమ్.ఏ. & యు.డి., ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారికి ఈ కార్యాలయపు లేఖ నెం.101359/15, తేది: 15-11-16 ద్వారా కోరడమైనది. అందుపై ప్రిన్సిపల్ సెక్రటరీ, ఎమ్.ఏ. & యు.డి., వారు నోటు ఆర్డర్ ద్వారా పైన ఉదహరింపబడిన పనులకు పరిపాలన మంజూరు ఇవ్వడమైనదనీ, అమరావతి మెట్రో రైల్ కార్పోరేషన్ లిమిటెడ్, విజయవాడ వారి లేఖ నెం.116/AMRC/Admn/VMC/2016-1, తేది: 23-11-16 ద్వారా మేనేజింగ్ డైరక్టర్ వారు ఈ కార్యాలయమునకు తెలియపరుస్తూ, తదుపరి చర్యలు తీసుకోవలసినదిగా కోరియున్నారు.

పై ఉదహరింపబడిన పనులను వాటి ఎదురుగా పేర్కొనబడిన అంచనాలతో అమరావతి మెట్రో రైల్ కార్పోరేషన్ లిమిటెడ్ వారి నిధులతో విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా చేపట్టుటకు సదరు విషయములను విశిదము కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(Rc.No.EE3-101359/2015)

8/462- కేంద్ర ప్రభుత్వం వారు ప్రవేశపెట్టిన అటల్ మిషన్ ఫర్ రేజువనేషన్ మరియు అర్బన్ ట్రాన్స్ ఫార్మేషన్ అనగా అమృత్ పథకం ద్వారా నగర పరిధిలో గ్రీనరీ మరియు పార్కులను అభివృద్ధి చేయుటకు నిధులను కేటాయించటమైనది.

2015-2016 సంవత్సరమునకుగాను అమృత్ పథకం ద్వారా రాజీవ్‌గాంధీ పార్కును అభివృద్ధి చేయుటకు రూ.1.00 కోటిలకు అంచనాలు తయారు చేయబడి అమోదము కొరకు ఆంధ్రప్రదేశ్ అర్బన్ గ్రీనింగ్ మరియు బ్యూటిఫికేషన్ కార్పోరేషన్ లిమిటెడ్ వారికి పంపడమైనది.

ప్రస్తుతము ఆంధ్రప్రదేశ్ అర్బన్ గ్రీనింగ్ మరియు బ్యూటిఫికేషన్ కార్పోరేషన్ లిమిటెడ్ వారు తమ లేఖ నందు 2016-17 సం.నకు గాను అమృత్ పథకం ద్వారా ఎంపిక చేయబడిన ప్రదేశములను అభివృద్ధి చేయుటకు అవసరమైన పనులను అనగా అంచనాల తయారీ, టెక్నికల్ అనుమతి, టెండర్లు పిలుచుట, ఎంపిక చేయబడిన సంస్థకు పనులను అప్పగించుట మొదలగు పనులను సదరు కార్పోరేషన్ వారు నిర్వహించుటకు తమ సహకారం అందించగలమని తెలియచేసియున్నారు. టెక్నికల్ నిపుణుల కొరత కారణంగా సదరు పై తెలిపిన విధంగా 2016-17 సంవత్సరమునకు ఎంపిక చేయబడిన సితార జంక్షన్ నుండి గొల్లపూడి "Y" జంక్షన్ వరకు పార్కు మరియు గ్రీన్ బెల్ట్ అభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టు వర్కును ఆంధ్రప్రదేశ్ అర్బన్ గ్రీనింగ్ మరియు బ్యూటిఫికేషన్ కార్పోరేషన్ లిమిటెడ్ వారిచే నిర్వహించుటకుగాను కౌన్సిల్ వారి అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.H1-140497/16)

9/463 - జడ్.పి.హెచ్. స్కూలు, అడవినెక్కలం, ఆగిరిపల్లి మండలం నందు ఎస్.ఏ (ఇంగ్లీషు) గా పని చేయుచున్న శ్రీమతి ఎన్.ఎమ్.నీలిమ గారి భర్తగారైన లేటు శ్రీ కె.బసవరావు, మండల పరిషత్ డెవలప్‌మెంటు ఆఫీసరు, పమిడిముక్కల మండలం. ఆమె ఎ.కె.టి.పి. ఎమ్.సి.హెచ్.స్కూలు, విజయవాడ నందు జిల్లా కలెక్టరు గారి ఆదేశానుసారం ది.1-10-2016 నుండి డిప్యూటెడ్ చేయబడినారు. తదుపరి శ్రీమతి ఎన్.ఎమ్.నీలిమ, ఎస్.ఏ (ఇంగ్లీషు) డిప్యూటెడ్ కాకుండా బదిలీ కోరుచున్నారు. శ్రీమతి ఎన్.ఎమ్.నీలిమ, ఎస్.ఏ (ఇంగ్లీషు) గా ఆమె సర్వీసు విజయవాడ నగరపాలక సంస్థకు బదిలీ అగుటకు సంబంధించి "నో అబ్జెక్షన్ సర్టిఫికేట్" కోరియున్నారు. కావున, సదరు విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికేట్ జారీచేయు విషయముపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.

(Rc.K2-143192/2017)

10/464- దరఖాస్తుదారులు 1) శ్రీ ముప్పవరపు నాగేశ్వరరావు, తండ్రి: లేటు ముప్పవరపు కోటేశ్వరరావు, 2) శ్రీ ముప్పవరపు భరత్ చౌదరి, తండ్రి: లేటు ఎమ్.రవి చౌదరి, తమ దరఖాస్తులో పటమటలోని ఆర్.ఎస్. నెం.210/3, సమీప డోరు నెం.74-14-40/1,2, నివాస ఉపయోగం నుండి వాణిజ్య (కమర్షియల్) ఉపయోగమునకు భూమి వినియోగ మార్పిడి చేయవలసినదిగా కోరియున్నారు.

ఇందుపై తెలియజేయునది సదరు స్థలం మొత్తం 873.38 చ.మీ.లు, ఆర్.ఎస్. నెం.210/3, సమీప డోరు నెం.74-14-40/1, 2 పటమటలో వున్నది. ప్రతిపాదిత స్థలమునకు పడమర వైపు గల రోడ్డు వెడల్పు ప్రస్తుతం సదరు స్థలం వద్ద 70’-0” అడుగులు వున్నది. సదరు రోడ్డు మాస్టరు ప్లాను ప్రకారం ZDP రోడ్డుగా వున్నది. టౌన్ సర్వేయర్ గారి రిమార్కుల ప్రకారం మొత్తం ప్రైవేటు స్థలం 873.38 చ.మీ. ఆర్.ఎస్.

నెం.210/3 పటమటలో వున్నట్లు సదరు స్థలములో ప్రభుత్వ భూమి ఆక్రమణ ఏదియు లేనట్లు మరియు కొలతలు, రోడ్డు కొలతలు రికార్డుల ప్రకారం మరియు నేలపై సరిపోయినట్లు తెలిపియున్నారు.

జోనల్ డెవలప్మెంటు ప్లాను (ZDP) ప్రకారం సదరు స్థలం రెసిడెన్షియల్ ఉపయోగంగా మార్క్ చేయబడినది. మరియు పడమర వైపున ఇప్పటికీ 70'-0" అడుగుల వెడల్పు రోడ్డు వున్నది. సదరు స్థలం పరిసర ప్రాంతములో చిన్న షాపులు కూడా వున్నవనియు అభివృద్ధి చెందిన 70'-0" అడుగుల రోడ్డు కలిగి మరియు సదరు రోడ్డు మాస్టర్ ప్లాను ప్రకారం భవిష్యత్తులో 80'-0" రోడ్డుగా వెడల్పు చేయుటకు నిర్ణయింపబడినది. సదరు రోడ్డు స్థలమునకు దారి కలిగి వున్నది. సదరు ఏరియా వాణిజ్య భవనాల నిర్మాణంలో అభివృద్ధి చెంది వున్నది. గతంలో చాలాకాలం క్రితం నివాసయోగ్యంగా ఉపయోగించబడి వున్నది. సదరు స్థలం వాణిజ్య యోగ్యంగా చేయు అవకాశం వున్నది.

ఇందుపై పటమట ఆర్.ఎస్. నెం.210/3 లోని మొత్తం 873.38 చ.మీ. ల స్థలం దరఖాస్తుదారులు కోరిన విధంగా నివాస వినియోగం నుండి వాణిజ్య వినియోగమునకు భూ వినియోగ మార్పిడి చేయుటకు నిర్ణీత ఫీజు వసూలు చేసి కమీషనరు, సి.ఆర్.డి.ఏ., విజయవాడ వారికి ది.28-11-2014న లేఖ వ్రాయగా కమీషనరు, సి.ఆర్.డి.ఏ వారు నెం.CRDA-11025/5/2016-AD-9, dt.25-5-2016 గల లేఖలో ప్రభుత్వం వారు G.O.Ms.No.95 MA&UD వారు ది.23-4-2016 గల ఉత్తర్వులలో భూ వినియోగ మార్పిడి అధికారాలను CRDA పరిధిలో CRDA వారికి డెలిగేట్ చేసి వున్నట్లు తెలుపుచూ భూ వినియోగ మార్పిడి (CLU) దరఖాస్తులను నిర్ణీత ఫార్మేట్‌లలో పూర్తి చేసి ఈ క్రింద తెలిపిన వాటితో ప్రతిపాదన పంపవలసినదిగా కోరి వున్నారు.

1) కౌన్సిల్ తీర్మానం
2) ట్రాఫిక్ అసెస్మెంట్ రిపోర్టు

కావున, పటమట ఆర్.ఎస్.నెం.210/3 లోని మొత్తం 873.38 చ.మీ.ల స్థలం దరఖాస్తుదారులు 1) శ్రీ ముప్పవరపు నాగేశ్వరరావు, తండ్రి: లేటు ముప్పవరపు కోటేశ్వరరావు; 2) శ్రీ ముప్పవరపు భరత్ చౌదరి, తండ్రి: లేటు ఎమ్.రవి చౌదరి కోరిన విధంగా నివాస ఉపయోగము నుండి వాణిజ్య ఉపయోగమునకు భూమి వినియోగ మార్పిడి చేయుటకు ప్రతిపాదనను కమీషనరు, CRDA వారికి పంపుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.G2-134139/2016)

11/465- ప్రభుత్వం వారు G.O.Ms.No.335, dt.15-12-2016 నందు గౌరవ మేయరు గారు, గౌ.డిప్యూటీ మేయరు గారు మరియు గౌ.కార్పోరేటర్లకు ఈ క్రింద చూపిన విధంగా వారి యొక్క గౌరవ వేతనములు / కన్వేయన్స్ ఎలవెన్సు పెంపుదల చేసినారు.

| *వరుస నెం.* | *ప్రజా ప్రతినిధి పేరు* | *ప్రస్తుతము చెల్లించు గౌరవ వేతనం / కన్వేయన్స్ అలవెన్సు ఒక నెలకు (రూపాయలలో)* | *G.O.Ms.No.335, dt.15-12-2016 ప్రకారం పెంచిన గౌరవ వేతనం / కన్వేయన్స్ అలవెన్సు ఒక నెలకు (రూపాయలలో)* |
|---|---|---|---|
| 1 | మేయరు | 14,000 | 30,000 |
| 2 | డిప్యూటీ మేయరు | 8,000 | 20,000 |
| 3 | కార్పోరేటర్స్ | 4,000 | 6,000 |

కావున, ప్రభుత్వం వారు జారీ చేసిన G.O.Ms.No.335, dt.15-12-2016 ను అమలు చేయుటకున్నూ, పైన చూపిన విధముగా పెంచిన గౌరవ వేతనము / కన్వేయన్స్ అలవెన్సులను ది.15-12-2016 నుండి వారికి చెల్లించుట కొరకు మరియు ప్రభుత్వ G.O. ఉత్తర్వులు రికార్డు చేయుట కొరకు మరియు గౌరవ మేయరు గారి ముందస్తు అనుమతితో ఆఫీసు వారు తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయవలసినదిగా కోరుతూ వచ్చిన ఆఫీసు వారి సూచన చదవటమైనది. (ప్రభుత్వం వారి G.O. కాపీని జత చేయటమైనది)
(Rc.M3-131220/2014)

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

12/466- విజయవాడ నగరపాలక సంస్థ పట్టణ సామాజికాభివృద్ధి శాఖ (UCD) ద్వారా 59 డివిజన్లలోని మహిళలు డ్వాక్వా మహిళా పొదుపు సంఘాలుగా రిజిస్టర్ చేయబడుచున్నారు. 2014 లో రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్వా మహిళా పొదుపు సంఘాల వారు 2014 కి ముందు కాలంలో ఋణాలు బ్యాంకుల ద్వారా పొందినవారికి ఋణ మాఫి చేస్తున్నట్లు ఉత్తర్వులు యిచ్చినది. ఈ ఋణ మాఫీ నగరంలోని అన్ని డివిజన్లలో కూడా కొన్ని గ్రూపుల వారు 2014 కి ముందు ఋణం తీసుకున్నవారికి యిప్పటివరకు కూడా వర్తింపు జరగలేదు. దీనివలన పూర్తి స్థాయీ సమీక్షా రిపోర్టు UCD సెక్షను వారు తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రధమంగా అమలు జరిపిన ఋణ మాఫి పథకమును ఆయా సంఘాల వారికి కూడా వర్తింపు జరుగునట్లు తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించటమైనది.

**శ్రీ యండి. నజీర్ హుస్సేన్, 10వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

13/467- విజయవాడ నగరపాలక సంస్థ నందు గల ప్రాధమిక పాఠశాలలు మరియు ఉన్నత పాఠశాలల యందు గల మరుగుదొడ్లు తగిన శుభ్రత లేక చాలా అధ్వాన్న స్థితిలో ఉన్నవి. వాటిని శుభ్రపరచుటకు సిబ్బంది కొరత వలన కొంతమంది ఉపాధ్యాయులు, పిల్లలు వాటిని ప్రతిరోజు శుభ్రపరచవలసి వస్తున్నది. కావున నగరపాలక సంస్థలో ఉన్న పాఠశాలలన్నింటినీ శుభ్రపరచుటకు తగిన ఏర్పాట్లు చేయవలసినదిగా ప్రతిపాదించటమైనది.

14/468- విజయవాడ నగరంలోని 3 నియోజక వర్గములలోనూ ఎక్కడా కూడా తగిన సౌకర్యం కలిగిన ఉర్దూ మహిళా కళాశాలలు లేనందువల్ల ముస్లిమ్ బాలికలకు ఉన్నత విద్యకు చాలా ఇబ్బంది కలుగుచున్నది. దీనిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం వారు కళాశాల నిర్మించుటకు నిధులను మంజూరు చేసి యున్నారు. విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్‌లోని 42వ డివిజనులోని జంధ్యాల దక్షిణామూర్తి పాఠశాల ఆవరణ యందు కళాశాల నిర్మించుటకు కేటాయించవలసినదిగా ప్రతిపాదించటమైనది. అది విజయవాడ మునిసిపల్ ప్రభుత్వ కళాశాలగా గుర్తింపు పొంది ముస్లిమ్ బాలికల ఉన్నత చదువులకు ఉపయోగపడే విధంగా అనుమతి కొరకు ప్రతిపాదించటమైనది.

**శ్రీమతి షేక్ బీజాన్‌బి, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

15/469- 36వ డివిజన్‌లో గల విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల S.N.M.C ఉర్దూ స్కూల్ నందు ప్రస్తుతం 8వ తరగతి వరకు మాత్రమే ఉన్నది. 9వ తరగతి, 10వ తరగతులు లేని కారణంగా పిల్లలు మధ్యలోనే స్కూల్ మానేసే పరిస్థితి కలుగుచున్నది.

కావున 9వ తరగతి, 10వ తరగతి పిల్లల చదువును దృష్టిలో పెట్టుకొని S.N.M.C ఉర్దూ బోయస్ స్కూల్లో 9, 10వ తరగతులను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించటమైనది.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

16/470- మునిసిపల్ నగరపాలక సంస్థ పట్టణాలలో ప్రజల మౌళిక సదుపాయాలైన నీటి సరఫరా, డ్రైనేజి వ్యవస్థ, రవాణా, పారిశుద్ధ్య నిర్వహణలతోపాటు ఆకర్షణీయ పట్టణాల ఏర్పాటు, నదీ అభిముఖ ప్రాంతాల అభివృద్ధి తదితర ప్రాజెక్టు పనులను చేపట్టుటకుగాను "ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అస్సెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్" అనే సంస్థను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రజావసరాలకు చేపట్టే అభివృద్ధి పనులు ప్రైవేట్ కార్పోరేట్ కంపెనీలు నిర్వహిస్తూ లాభనష్టాల దృష్టితో పౌర సేవలకు ఛార్జీల భారం నిర్ణయించే అధికారం కల్పించబడుతుంది. ఈ విధానం 73, 74 భారత రాజ్యాంగ సవరణలకు అనుగుణంగా ప్రజలచేత ఎన్నుకోబడిన స్థానిక సంస్థల స్వపరిపాలన విధానమును అగౌరవపరిచే విధంగా ఏర్పడినది.

కావున రాష్ట్ర ప్రభుత్వం మునిసిపల్ నగరపాలక సంస్థ, పట్టణాలలో మౌళిక సదుపాయాల కల్పనను ప్రైవేటీకరణ చేయు "ఇన్‌ఫ్రా డెవలప్‌మెంట్ కార్పోరేషన్" ఏర్పాటు చర్యలను వెంటనే ఉపసంహరించాలని కోరుతూ ప్రతిపాదించటమైనది.

**శ్రీ గోగుల వెంకట రమణారావు, డిప్యూటీ మేయర్ గారి ప్రతిపాదన:-**

17/471- అజిత్‌సింగ్ నగర్ Excel Plant దగ్గర గార్బేజ్ డంప్ చేయుచున్నారు. డంప్ చేసిన గార్బేజ్ వలన 53, 54, 55, 56 డివిజన్ల ప్రజలు అనారోగ్యానికి గురవుచున్నారు. ఆ వాసన భరించలేక పజలు యిబ్బందులుపడుచున్నారు. వెంటనే డంపింగ్ చేసిన గార్బేజ్‌ని అక్కడ నుండి తరలించి, ఆ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని కాపాడగలరని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ నందెపు జగదీష్, 57వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

18/472- 57వ డివిజన్ నందు

(1) LBS నగర్ డోరు నెం.77-197-21 ఇల్లు ఎదురుగా
(2) లక్ష్మీనగర్ డోరు నెం.77-4/1-18 ఇల్లు ఎదురుగా
(3) కరంటు ఆఫీసు రోడ్డు డోరు నెం.77-183-20 ఇల్లు ఎదురుగా
(4) AVS రెడ్డి రోడ్డు డోరు నెం.77-182-21 ఇల్లు ఎదురుగా
(5) AVS రెడ్డి రోడ్డు డోరు నెం.77-55-11 ఇల్లు ఎదురుగా

ఉన్న పార్కులకు ఎత్తు గోడలు పడిపోయినందున అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నందున స్థానికులు ఇచ్చిన సమాచారం మీకు విన్నవిస్తున్నాను. దయచేసి ఈ పార్కుల ప్రహారీగోడల ఎత్తును పెంచుటకు నిధులను మంజూరు చేయగలందులకు వినయపూర్వకంగా విన్నవించుకొంటున్నాను.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

19/473- విజయవాడ నగరపాలక సంస్థ ప్రతిష్టాత్మకంగా భావించి గాంధీనగర్ CRDA ఆఫీసు ఎదుట "ప్రధమ సోషలిస్టు రాజ్య స్థాపకుడైన వి.ఐ.లెనిన్" గారి కాంస్య విగ్రహమును ఆనాటి కౌన్సిల్ తీర్మానము ననుసరించి ఏర్పాటుచేసి చుట్టూ ప్రహరీ నిర్మించి గ్రీనరీతో అభివృద్ధిపరచటమైనది. ప్రహరీ గోడ ఎత్తు తక్కువగా ఉండుట వలన చిరు వ్యాపారులు, ఆక్రమణదారుల చర్యల వలన ప్రహరీ పాడైనది.

కావున విజయవాడ నగర చరిత్రలో ఒక ముఖ్య పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దుటకు వి.ఐ.లెనిన్ గారి విగ్రహం చుట్టూ పరిసర ప్రాంతాల ప్రహరీ గోడ నిర్మించి గ్రీనరీతో అభివృద్ధిపరచుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించటమైనది.

**శ్రీమతి గుర్రం కనకదుర్గ, 30వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

20/474- 30వ డివిజనులోని కె.ఎల్.రావు పార్కు నందు నమ్మ Toilets ను ప్రజల కోరిక మేరకు వెంటనే ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించటమైనది.

21/475- 30వ డివిజనులోని పాల ఫ్యాక్టరీ దగ్గర గల వాల్మీకి కల్యాణ మండపం ప్రక్కన చాలా స్థలం వృధాగా నిరుపయోగంగా, ఆకతాయిలకు అడ్డాగా ఉంటున్నది. కావున, ఆ కార్పోరేషన్ వారి కొండ పోరంబోకు స్థలమును 30వ డివిజనులోని నాయీ బ్రాహ్మణ సంఘం వారికి 3 సెంట్లు స్థలాన్ని కేటాయించవలసినదిగా కోరుచున్నాను. దానిలో వారు ఒక్క బిల్డింగు ఏర్పరచుకొని, దానిలో సంఘానికి సంబంధించి ప్రజలకు ఉపయోగపడేలాగ కార్యక్రమాలు చేయుటకుగాను వారికి అక్కడ 3 సెంట్ల స్థలం కేటాయించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించటమైనది.

22/476- 30వ డివిజనులోని పారిశుద్ధ్యమునకు సంబంధించి మొత్తం ఎంత మంది 30వ డివిజన్‌లో పనిచేస్తున్నారు? ఎక్కడెక్కడ చేస్తున్నారు? ప్రజల అవసరం కొరకు చెత్త ఎత్తించాల్సినప్పుడు, డ్రైన్లు తీయించాల్సినప్పుడు మరియు దోమల మందు కొట్టించాల్సినప్పుడు వారి యొక్క పూర్తి సమాచారం అవసరం కనుక వారి ప్రోగ్రామ్ లిస్టు మరియు పనిచేసే వారి ఫోన్ నెంబర్స్ ఏ ఏ సందులలో ఎవరెవరు చేస్తున్నారో వివరాలు తప్పనిసరిగా ఆయా కార్పోరేటర్ల దగ్గర ఉండవలెను. పై తెలిపిన సమాచారం ప్రతి ఒక్క కార్పోరేటర్‌కి 59 డివిజన్‌లలో కల్పించాలని కోరుచూ ప్రతిపాదించటమైనది.

23/477- విజయవాడ నగరం మొత్తం 59 డివిజన్‌లలో ప్రతి ఒక్క చోట సందులలో మరియు మెయిన్ రోడ్లలో Food Junction ల వద్ద స్ట్రీట్ వెండర్స్ దగ్గర చెత్త వేయుటకు చిన్న సైజు చెత్త బకెట్స్ ఏర్పాటు చేస్తూ ఫుడ్ సెక్షన్ వారు వారి యొక్క చెత్తను వారే రోజూ తరలించే విధంగా కఠినమైన చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించటమైనది.

**శ్రీ బుల్లా విజయకుమార్, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

24/478- 50వ డివిజను నందు రైతు బజారు ప్రక్కన గల దోభిఖానాకు సంబంధించి గతంలో నిర్మించిన షెడ్డు పూర్తి స్థాయిలో ధ్వంసమై రజకులు వాడుకొనుటకు పూర్తి ఇబ్బందిగా ఉన్న నేపధ్యంలో సదరు షెడ్డును పున:నిర్మాణం చేపట్టవలసినదిగా కోరటమైనది.

25/479- 50వ డివిజను నందు గల శ్రీ వెలగపూడి లక్ష్మణ దత్తు స్కూలు నందు 5వ తరగతి వరకు మాత్రమే ఉన్నది. డివిజను చుట్టుప్రక్కల గల విద్యార్థులు చాలా దూరం వెళ్లి పై తరగతులు చదువుకుంటున్నారు. కావున, ప్రస్తుతం ఉన్న స్కూలును అప్ గ్రేడ్ చేయమని కోరుతూ ప్రతిపాదించడమైనది.

26/480- 50వ డివిజను నందు గల శ్రీ వెలగపూడి లక్ష్మణ దత్తు స్కూలు నందు జరుగు ప్రభుత్వ కార్యక్రమాలు అనగా జన్మభూమి, ఇతర కార్యక్రమాలు మరియు డివిజను ప్రజలు చేసుకొను పలు రకాల కార్యక్రమాలకు, అలాగే స్కూలు విద్యార్థులకు సంబంధించి చేయు కార్యక్రమాలకు అనువుగా ఒక కళా వేదికను నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

27/481- 50వ డివిజను నందు గల సైడు కాలువలు పూర్తి స్థాయిలో ధ్వంసమై మురుగు నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారి నీరు నిల్వ ఉండి పోవుచున్నది. దీనివలన అపరిశుభ్ర వాతావరణం ఏర్పడి తీవ్ర దుర్వాసన, దుర్గంధం వెదజల్లుతూ దోమల వ్యాప్తికి నిలయంగా మారింది.

కావున, డివిజనులో ఉన్న సైడు కాలువలను జనరల్ ఫండు ద్వారా వచ్చు నిధులతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి స్థాయిలో సైడు కాలువలను పున:నిర్మాణం గావించగలరని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ పల్లెం రవికుమార్, 22వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

28/482- ఫీడర్ రోడ్డు 22వ డివిజను మొదలు 24వ డివిజను వరకు ఉండడం వలన వైవే నిర్మాణ విషయంలో ఫీడర్ రోడ్డు పూర్తిగా పాడై పాదచారులకు మరియు వాహనదారులకు చాలా ఇబ్బందికరముగా ఉంటున్నది. అధికారులు రోడ్లు వేస్తామని చెప్పుచున్నారు. కానీ పని మొదలు పెట్టడం లేదు. కాబట్టి ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, త్వరగా ఫీడర్ రోడ్డును నిర్మించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

29/483- 22వ డివిజన్ నందు కాలువ ఒడ్డున కర్మల భవనం కార్పోరేషన్ పరిధిలో కలదు, 22వ డివిజనులో అద్దెలకు ఎక్కువగా ఉండేవారు ఉన్నారు. ఎవ్వరైనా చనిపోయిన యెడల స్వంత గృహము కలవారు చనిపోయినవారిని ఇంటివద్ద పెట్టుటకు అంగీకరించడం లేదు. స్థానిక ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున, కర్మల భవనం ప్రక్కన చనిపోయిన వారి బాడీలను పెట్టుకొనుటకు షెడ్ నిర్మించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ చందన సురేష్ , 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

30/484- 24వ డివిజన్ నందు గల స్వర్గపురి నందు గతంలో వాచ్‌మేన్ వుండేవాడు. అతనిని అక్కడ నుండి మార్చి వేరే ప్రదేశానికి మార్చడం జరిగినది. కాని ఇంత వరకు కొత్త వాచ్‌మేన్‌ను కేటాయించలేదు. త్వరలో రూ.74 లక్షలతో స్వర్గపురిని ఆధునీకరణ చేయుచున్న తరుణములో వాచ్‌మేన్ అవసరత ఎంతైనా వున్నది. కావున, స్వర్గపురికి వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

31/485- 24వ డివిజన్ నందు గల స్వర్గపురిలో పనిచేయుటకు గతంలో 5 శానిటేషన్ సిబ్బంది ఉండేవారు. వారిలో ఇరువురు చనిపోవడం జరిగినది. ఒకరు లాంగ్ లీవులో వున్నారు. ప్రస్తుతము శానిటేషన్ సిబ్బంది ఇరువురు మాత్రమే పనిచేస్తున్నారు. కావున, శానిటేషన్ సిబ్బందిని ఏర్పాటు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

32/486- 24వ డివిజన్ నందు గల స్వర్గపురి రోడ్డులో కల్వర్టులు సరిగాలేనందున, మిల్లరు సైడు డ్రైన్‌లో పడిపోయినది. దానిని పూడ్చి మిల్లరును బయటకు తీయడం జరిగినది. కావున, స్వర్గపురి రోడ్డులో కావలసిన ప్రదేశములలో కల్వర్టులు ఏర్పాటు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

33/487- 24వ డివిజన్ నందు పుష్కరములకు అడ్డు రాకుండా ఉండుటకు గృహములు తొలగించడం జరిగినది. రోడ్డు నిర్మాణ సమయంలో కొంత భాగాన్ని రోడ్డు నిర్మించకుండా వదిలివేయడం జరిగినది. ఆ యొక్క ప్రదేశము మట్టి దిబ్బలతో నిండి ఉన్నందు వలన స్థానికులకు చాలా ఇబ్బందిగా ఉన్నది. కావున, రోడ్డు భాగాన్ని పూర్తి చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

34/488- స్థానిక స్వర్గపురి నందు గ్రీనరీ మరియు మొక్కలకు నీరు పెట్టుటకు సిబ్బంది లేరు. గ్రీనరీ ఎండిపోవుచున్నది. కావున, హార్టీకల్చర్ విభాగము నుండి గ్రీనరీ చూచుకొనుటకుగాను ఒక వ్యక్తిని ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ పల్లెం రవి కుమార్, 22వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

35/489- 22వ డివిజన్ యందు కుట్టు శిక్షణా కేంద్రమును ఏర్పాటుచేసి, అర్హతవున్న వారికి కుట్టు మిషన్లు ఇప్పించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను. 22వ డివిజన్ యందు గల కార్పోరేషన్ స్థలంలో ఒక షెడ్డు వున్నది. దానిని మరమ్మత్తులు చేయించి అందులో కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

36/490- 22వ డివిజన్ యందు వృద్దులు చాలా ఇబ్బందిపడుచున్నారు. పెన్షన్స్ తీసుకునే సమయంలో ఐరిస్, వేలి ముద్రలు పడటం లేదు, వారికి బ్యాంకునకు వెళితే ATM కార్డులు కూడా ఇవ్వడంలేదు. దీనివలన వారి పెన్షన్‌లు రద్దు అవుతున్నవి. ఈ సమస్యను త్వరగా పరిశీలించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి అవుతు శ్రీశైలజ, 59వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

37/491- 59వ డివిజన్ పరిధిలోని కుందావారి కండ్రిక కాలనీ (NSC బోస్ నగర్) మరియు ప్రజాశక్తి నగర్‌లోని ప్లాట్స్ అన్నియు 42 గజాలు, 70 గజాలు ప్రభుత్వం వారు మంజూరు చేసినవి. వీటిలో నివశించువారు కడు పేదవారు. కావున, ఈ కాలనీలలో నివశించుచూ తెల్ల రేషన్ కార్డు కలిగియుండి రేకుల షెడ్డు మరియు జీర్ణావస్తలో వున్న ప్రభుత్వం వారు నిర్మించి యిచ్చిన గృహముల వారికి తాత్కాలికముగా UGD కనెక్షన్ తక్కువ రేటుకు ఇచ్చే విధంగా నిర్ణయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ చందన సురేష్, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

38/492- ప్రతి నెలా మొదటి ఆదివారం జరుగు "హ్యాపీ సండే" కార్యక్రమము పద్మావతి ఘాట్ యందు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

39/493- 22, 23, 24 డివిజన్‌లకుగాను నేషనల్ హైవేకు అనుసంధానం చేయుచూ గతములో 3 సబ్-వేలు అడగడం జరిగినది. కానీ రాఘవయ్య పార్కు వద్ద మాత్రమే సబ్-వే నిర్మించడం జరిగినది. కానీ అధిక జనాభా నివసిస్తున్న కృష్ణలంక ప్రాంతానికి తప్పకుండా 3 సబ్-వేలు నిర్మించవలసి వున్నది. కావున, అమెరికన్ హాస్పిటల్, బందరు లాకులు, రాణిగారి తోటలలో సబ్-వేలు నిర్మించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ గుండారపు హరిబాబు, 26వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను కౌన్సిల్ నందు ప్రవేశపెట్టగా, కౌన్సిల్ తీర్మానము నెం.355, తేది: 29-01-2016న క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీనకు రిఫర్ చేసినారు. క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.13, తేది: 14-03-2016 నందు ఆమోదించుచూ, కౌన్సిల్ ముందుంచవలసినదిగా కోరియున్నారు:-**

40/494- 26వ డివిజన్ నందు హైదరాబాదు హైవే రోడ్డు నుండి కన్యకాపరమేశ్వరీ అడ్డరోడ్డు వరకు ఉన్న ఏరియాకు ప్రజలందరు కలసి "తూనుగుంట్ల వెంకటరత్నం" కాలనీగా పేరు పెట్టవలసినదిగా కోరుచున్నారు. కావున వారి కోరిక మేరకు కాలనీ పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది. 1-3/18-32 అను డోరు నెంబరు ఆ కాలనీ మొత్తానికీ ఒక్కటే ఉంది. దానిని మార్చి సీరియల్ వారీగా డోరు నెంబర్లు కూడా వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ వెణుతురుమిల్లి హరనాధ స్వామి, 33వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను కౌన్సిల్ నందు ప్రవేశపెట్టగా, కౌన్సిల్ తీర్మానము నెం.411, తేది: 29-01-2016న క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీనకు రిఫర్ చేసినారు, క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.14, తేది: 14-03-2016 నందు ఆమోదించుచూ, కౌన్సిల్ ముందుంచవలసినదిగా కోరియున్నారు</u>:-**

41/495- 33వ డివిజనులోని నౌరంగం రోడ్డును ప్రజలందరు "పిడుగు బంగారమ్మ సందు" పేరుతో పిలుస్తున్నారు. కావున ప్రజల కోరిక మేరకు ఆ సందు పేరును కౌన్సిల్‌లో ఆమోదించుటకుగాను ప్రతిపాదించడమైనది. ఈ సందు పేరు పెట్టుటకు అక్కడి ప్రజల సంతకాలతో కూడిన లేఖను సేకరించి జతపర్చడమైనది.

**<u>శ్రీమతి పిరియా జగదాంబ, 55వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను కౌన్సిల్ నందు ప్రవేశపెట్టగా, కౌన్సిల్ తీర్మానము నెం.428, తేది: 29-01-2016న క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీనకు రిఫర్ చేసినారు, క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.15, తేది: 14-03-2016 నందు సింగ్‌నగర్ ఎన్.టి.ఆర్. సర్కిల్‌గా నామకరణం చేయవలసినదిగా కోరుతూ తీర్మానించి, కౌన్సిల్ ముందుంచవలసినదిగా కోరియున్నారు</u>:-**

42/496- 55వ డివిజన్ నందు పైపుల రోడ్డు జంక్షన్‌ను "NTR సర్కిల్" గా పేరు మార్పు చేయవలసినదిగా స్థానికులు చాలా కాలముగా కోరుచున్నారు.

కనుక ప్రజల కోరిక ననుసరించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ పద్మశ్రీ డా. నందమూరి తారక రామారావు గారి సేవలకు గుర్తింపుగా పైపుల రోడ్డు జంక్షన్‌ను "NTR సర్కిల్" గా పేరు మార్పు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి కె.రమాదేవి, 12వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను కౌన్సిల్ నందు ప్రవేశపెట్టగా, కౌన్సిల్ తీర్మానము నెం.439, తేది: 29-01-2016న క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీనకు రిఫర్ చేసినారు, క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.17, తేది: 14-03-2016 నందు ఆమోదించుచూ కౌన్సిల్ ముందుంచవలసినదిగా కోరియున్నారు</u>:-**

43/497- 12వ డివిజను దర్శిపేటలోని కృష్ణవేణి వాటర్ ప్లాంటు ప్రక్క రోడ్డుకి "యామా రంగయ్య" గారి పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి షేక్ సహేరా బాను, 6వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను కౌన్సిల్ నందు ప్రవేశపెట్టగా, కౌన్సిల్ తీర్మానము నెం.442, తేది: 29-01-2016న క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీనకు రిఫర్ చేసినారు, క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.18, తేది: 14-03-2016 నందు ఆమోదించుచూ తీర్మానించి, కౌన్సిల్ ముందుంచవలసినదిగా కోరియున్నారు</u>:-**

44/498- 6వ డివిజనులోని చుట్టుగుంట, గులాం మొహిద్దీన్ నగర్‌లోని పాత సర్వోదయ స్కూల్ వీధికి "గన్నే రామలింగేశ్వర రావు వీధి" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి దేవినేని అపర్ణ, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను కౌన్సిల్ నందు ప్రవేశపెట్టగా, కౌన్సిల్ తీర్మానము నెం.465, తేది: 29-01-2016న క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీనకు రిఫర్ చేసినారు. క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.20, తేది: 14-03-2016 నందు ఆమోదించుచూ తీర్మానించి, కౌన్సిల్ ముందుంచవలసినదిగా కోరియున్నారు</u>:-**

45/499- 2వ డివిజను భారతీనగర్ మెయిన్ రోడ్డుకు "కవిరాజు త్రిపురనేని రామస్వామి" గారి పేరు పెట్టుకొనుటకు కాలనీ వారందరూ అడుగుచున్నారు. కావున ప్రతిపాదించడమైనది.

**శ్రీ షేక్ హబీబుల్లా, 27వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను కౌన్సిల్ నందు ప్రవేశపెట్టగా, కౌన్సిల్ తీర్మానము నెం.496, తేది: 29-01-2016న క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీనకు రిఫర్ చేసినారు. క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.21, తేది: 14-03-2016 నందు ఆమోదించుచూ తీర్మానించి, కౌన్సిల్ ముందుంచవలసినదిగా కోరియున్నారు:-**

46/500- 27వ డివిజన్‌లోని నేషనల్ హైవే-9 ఉత్తరం క్రాంబ్వే రోడ్డు, దక్షిణం మసీదు రోడ్డు గల నాలుగు రోడ్ల జంక్షన్‌కు "బిలాల్ సెంటర్" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ నందెపు జగదీష్, 57వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను కౌన్సిల్ నందు ప్రవేశపెట్టగా, కౌన్సిల్ తీర్మానము నెం.515, తేది: 29-01-2016న క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీనకు రిఫర్ చేసినారు. క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.22, తేది: 14-03-2016 నందు సింగ్‌నగర్ ఎన్.టి.ఆర్. సర్కిల్‌గా నామకరణం చేయవలసినదిగా కోరుతూ తీర్మానించి, కౌన్సిల్ ముందుంచవలసినదిగా కోరియున్నారు:-**

47/501- 57వ డివిజన్‌కి ఆనుకొని వున్న పైపుల రోడ్డు సెంటర్‌కు ఎన్.టి.ఆర్. సర్కిల్‌గా నామకరణం చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ ఎమ్.డి.నజీర్ హుస్సేన్, 10వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

48/502- 10వ డివిజన్‌లోని పండరీపురం రోడ్డు నెంబరు: 6 నందు నివసించి స్వర్గస్థులైన కీ.శే. శ్రీ షేక్ మీరా సాహెబ్ గారు ఈ ప్రాంత అభివృద్ధి కొరకు చాలా సేవలుచేసి వున్నారు. కావున, ఈ రోడ్డు నివాసితుల కోరిక మేరకు పండరీపురం రోడ్డుకు "షేక్ మీరా సాహెబ్ వీధి" గా నామకరణం చేయుటకు ప్రతిపాదించటమైనది.
(క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారి తీర్మానము నెం.4, తేది: 14-03-2016 నందు ఆమోదించుచూ, కౌన్సిల్ ముందుంచవలసినదిగా కోరియున్నారు)

**శ్రీ జాస్తి సాంబశివరావు, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

49/503- 8వ డివిజన్ యందు గల సున్నపు బట్టీల సెంటర్ నుండి NH-5 సర్వీసు రోడ్డు వరకు గల రోడ్డుకు ఇప్పటి వరకు ఎటువంటి పేరు లేదు (5 & 13 బస్ రూట్‌గా పిలువబడుచున్నది). ఈ రోడ్డుకు ప్రియతమ ముఖ్యమంత్రి, ఈ రాష్ట్రానికి అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసి, అనేకమయినటువంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలనుచేపట్టి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతిని రాజధానిగా ప్రకటించి, రాజధానిలో భాగంగా విజయవాడ నగరాన్నిచేర్చి, విజయవాడ నగరం సర్వతోముఖాభివృద్ధికి బాటలు వేస్తున్నటువంటి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి పేరును పైన పేర్కొనబడినటువంటి రోడ్డుకు నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
(క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారి తీర్మానము నెం.5, తేది: 14-03-2016 నందు ఆమోదించుచూ, కౌన్సిల్ ముందుంచవలసినదిగా కోరియున్నారు)

**శ్రీ చెన్నుపాటి గాంధి, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

50/504- 13వ డివిజన్‌లో మార్గ్‌కృష్ణ వెనుక గల గేటుకు నిర్మలా కాన్వెంట్ ఎదురుగా వున్న సందుకు "దండమూడి సుభాస్ చంద్రబోస్" A.P.S.E.B., Retd. D.E., పేరును ఆ వీధికి పెట్టవలసినదిగా కోరుచున్నాను. ఈయన గతంలో ఆ రోడ్డునందు స్పీడ్ బ్రేకర్ దాటుతూ పడిపోయి చనిపోయినారు. కావున, అక్కడ వున్న స్థానికులు వారి పేరు పెట్టవలసినదిగా కోరుతున్నారు.
(క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారి తీర్మానము నెం.6, తేది: 14-03-2016 నందు ఆమోదించుచూ, కౌన్సిల్ ముందుంచవలసినదిగా కోరియున్నారు)

**శ్రీ కావటి దామోదర రావు, 15వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

51/505- 15వ డివిజన్ నందు గల చలసాని నగర్
4th Cross Roadకు - డా. ఎ.పి.జె. అబ్దుల్ కలాం వీధిగా నామకరణము చేయవలసినదిగాను,
2nd Cross Roadకు - డా. బి.ఆర్. అంబేద్కర్ వీధిగా నామకరణము చేయవలసినదిగాను,
మూడవ రోడ్డుకు - మథర్ థెరిస్సా పేరుతో నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
(క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారి తీర్మానము నెం.7, తేది: 14-03-2016 నందు ఆమోదించుచూ, కౌన్సిల్ ముందుంచవలసినదిగా కోరియున్నారు)

**శ్రీ షేక్ హబీబుల్లా, 27వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

52/506- భవానీపురం 27వ డివిజన్‌లో నేషనల్ హైవే " 9 " పైన దక్షిణమున మసీదు వీధి, ఉత్తరాన "దర్గా" మరియు క్రాంబ్వే రోడ్డు, తూర్పు పడమర - నేషనల్ హైవే, వీటి మధ్య గల మెయిన్ జంక్షన్‌కు " బిలాల్ సెంటర్ " గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
(క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారి తీర్మానము నెం.8, తేది: 14-03-2016 నందు ఆమోదించుచూ, కౌన్సిల్ ముందుంచవలసినదిగా కోరియున్నారు)

**శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

53/507- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరి పేట కంసాలిపేటలో 19-2-1 నుండి 19-2-15/1 వరకు "ధనేకుల వెంకట సుబ్బారావు వీధి" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. స్థానికుల యొక్క సంతకములు కూడా ఈ లేఖ వెనుక సేకరించడమైనది.
(క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారి తీర్మానము నెం.9, తేది: 14-03-2016 నందు ఆమోదించుచూ, కౌన్సిల్ ముందుంచవలసినదిగా కోరియున్నారు)

54/508- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరి పేట కంసాలిపేటలో 19-6-1 నుండి 19-6-15/1 వరకు కీ.శే. "శ్రీ మురహరిశెట్టి లక్ష్మయ్య గారి వీధి" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. స్థానికుల యొక్క సంతకములు కూడా ఈ లేఖ వెనుక సేకరించడమైనది.
(క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారి తీర్మానము నెం.10, తేది: 14-03-2016 నందు ఆమోదించుచూ, కౌన్సిల్ ముందుంచవలసినదిగా కోరియున్నారు)

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

55/509- భవానీపురం, క్రాంబ్వే రోడ్డులోని కొండవీడు అకాడమీకి దక్షిణం వైపున వున్న రోడ్డుకు కొత్తూరి తుకారామ్ బాబు గారు తన స్వంత ఖర్చులతో సుమారుగా రూ.3,60,000/-లు ఖర్చుపెట్టి రోడ్డు వేయించారు. కావున, ఆ రోడ్డుకు "సాయి తుకారామ్ రోడ్డు" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
(స్థానికుల యొక్క సంతకములతో కూడిన లేఖను దీనితో జతపర్చడమైనది, సదరు రోడ్డు వేయుటకు స్థానికుల భాగస్వామ్యమును అంగీకరించుచూ 40% కంట్రిబ్యూషన్ రూ.3,60,000/-లు నగరపాలక సంస్థకు చెల్లించుటకు ఇంజనీరింగ్ సెక్షన్ వారిచే జారీ

చేయబడిన ఎండార్సుమెంట్, రూ.3,60,000/-లు చెల్లించిన డి.డి. ఫొటోస్టాట్ కాపీలను యిందుతో జతపర్చడమైనది).

(క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారి తీర్మానము నెం.11, తేది: 14-03-2016 నందు ఆమోదించుచూ, కౌన్సిల్ ముందుంచవలసినదిగా కోరియున్నారు)

56/510- 28వ డివిజన్‌లోని టీచర్స్ కాలనీ డోర్ నెం.76-14-229/4 నుండి 76-14-235 వరకు గల రోడ్డుకు "శీతాల వారి వీధి" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

(క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారి తీర్మానము నెం.12, తేది: 14-03-2016 నందు ఆమోదించుచూ, కౌన్సిల్ ముందుంచవలసినదిగా కోరియున్నారు)

**శ్రీ భవకుమార్ బొప్పన, 3వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

57/511- 3వ డివిజన్‌లోని జయప్రకాష్ నగర్ కాలనీ ఏర్పడినప్పటి నుంచి ఆ కాలనీని అన్ని విషయములలో ముందుండి అభివృద్ధి చేస్తున్న ఆ కాలనీ ప్రెసిడెంట్, దావులూరి వెంకటేశ్వర రావు పేరుతో జయప్రకాష్ నగర్ మూడవ రోడ్డుకు దావులూరి వెంకటేశ్వర రావు వీధిగా నామకరణం చేయుటకు ఆ కాలనీ వాసులు కోరుచున్నారు. కావున, జయప్రకాష్ నగర్ 3వ రోడ్డుకు దావులూరి వెంకటేశ్వర రావు వీధిగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను (జయప్రకాష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మరియు కాలనీ నివాసితుల సంతకములతో కూడిన లేఖను జతపర్చుచున్నాను).

(క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారి తీర్మానము నెం.23, తేది: 14-03-2016 నందు ఆమోదించుచూ, కౌన్సిల్ ముందుంచవలసినదిగా కోరియున్నారు)

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు; శ్రీ గుండారపు హరిబాబు, 26వ వార్డు మెంబర్ మరియు శ్రీ కొణపర్తి వెంకటేశ్వర రావు, 38వ వార్డు మెంబరు గార్లచే ప్రవేశపెట్టబడిన ప్రతిపాదన:-**

58/512 - భవానీపురం ప్రాంతములోని క్రాంబ్వే రోడ్డు చివరి భాగం ఊర్మిళా నగర్, హైదరాబాద్ బైపాస్ రోడ్డు కలిసే కూడలి భాగాన్ని ఆ ప్రాంత సెంటర్‌కు "భవానీపురం ఎన్.టి.ఆర్. సర్కిల్" గా నామకరణం చేయాలని ఆ ప్రాంతము నుండి ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధుల మద్దతుతో ప్రజల సహకారముతో ప్రతిపాదించుచున్నాను.

(క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారి తీర్మానము నెం.24, తేది: 14-03-2016 నందు ఆమోదించుచూ, కౌన్సిల్ ముందుంచవలసినదిగా కోరియున్నారు)

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

59/513- భవానీపురం క్రాంబ్వే రోడ్డులో ఇరు వైపుల రోడ్డు వెడల్పుచేసి మార్కింగ్ ఇచ్చి అభివృద్ధి చేశారు. కాని, పాదచారులు రోడ్డు దాటుటకు ఎక్కడా మార్కింగ్ ఇవ్వటం జరుగలేదు. వేగ నిరోధకములు (స్పీడ్ బ్రేకర్స్) మరియు జీబ్రా గీతలు ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రతిపాదన.

(క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారి తీర్మానము నెం.25, తేది: 14-03-2016 నందు ఆమోదించుచూ, కౌన్సిల్ ముందుంచవలసినదిగా కోరియున్నారు)

**శ్రీ చెన్నుపాటి గాంధీ, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

60/514- 13వ డివిజన్‌లోని లబ్బీపేటలోని పాత పీకాక్ బార్ ప్రక్కన రోడ్డుకు కీర్తిశేషులు "రామినేని రంగారావు" పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

(క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారి తీర్మానము నెం.27, తేది: 14-03-2016 నందు ఆమోదించుచూ, కౌన్సిల్ ముందుంచవలసినదిగా కోరియున్నారు)

**<u>శ్రీమతి పిన్నమనేని శివరంజని, 1వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను కౌన్సిల్ నందు ప్రవేశపెట్టగా, కౌన్సిల్ తీర్మానము నెం.156, తేది:30-06-2016న క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీనకు రిఫర్ చేసినారు:-</u>**

61/515- 1వ డివిజన్ పరిధిలో వున్న దీపానివాస్ ఆపోజిట్‌లో వున్న రోడ్డుకు "శ్రీ కొల్లి సురేంద్ర బాబు కాలనీ" గా పేరు పెట్టుకొనుటకుగాను ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి దేవినేని అపర్ణ, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>**

62/516- 2వ డివిజన్ శ్రీ నగర్ కాలనీలోని తిమ్మరుసు వీధి మరియు యలమంచిలి గౌరంగ బాబు గారి వీధి మధ్యలో గల రోడ్డునకు "డాక్టరు సిరిపురపు వినయ్ బాబు స్ట్రీట్" గా నామకరణం చేయుటకు ఆ కాలనీలోని వారు అంగీకార పత్రము ఇచ్చినారు. కావున ఈ పేరును ధృవపర్చవలసినదిగా కోరుతున్నాను.
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.383, ది.25-11-2016న స్పోర్ట్సు కమిటీకి పంపుటకు తీర్మానించగా, స్పోర్ట్సు కమిటీ వారి తీర్మానము నెం.13, తేది: 28-12-2016నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించినారు)

63/517- 2వ డివిజన్ కరెన్సీ నగర్ నందలి డోర్ నెం.48-11/7-1 గా వున్నటువంటి రోడ్డుకు "తాతినేని సూర్యనారాయణ రావు వీధి"గా నామకరణము చేయుటకు ఆ కాలనీలోని అనేక మంది అంగీకారము తెలిపినారు. ఎవరికీ ఆక్షేపణలేని కారణముతో తీర్మానము చేయవలసినదిగా కోరుచున్నాను.
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.384, ది.25-11-2016న స్పోర్ట్సు కమిటీకి పంపుటకు తీర్మానించగా, స్పోర్ట్సు కమిటీ వారి తీర్మానము నెం.14, తేది: 28-12-2016 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించినారు)

**<u>శ్రీ చెన్నుపాటి గాంధీ, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-</u>**

64/518 - 13వ డివిజన్‌లోని చంద్రమౌళీపురంలోని పి.భాస్కరరావు (డాక్టర్) ఎన్నో సం.ల నుండి స్థిర నివాసులుగా వున్నారు. గతంలో ఆయన డాక్టర్ వృత్తి చేస్తూ ఎంతో మందికి సేవలు అందించినారు. కనుక, ఆయన జ్ఞాపకార్ధం చంద్రమౌళీపురం లోని మెయిన్ రోడ్డు - బందరు రోడ్డు నుండి జ్యోతి కన్వెన్షన్ హాలు వరకు వున్న మెయిన్ రోడ్డుకు కీ.శే. పి.భాస్కరరావు పేరు పెట్టమని ప్రజలు కోరుచున్నారు. కనుక వారి పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.424, ది.25-11-2016న స్పోర్ట్సు కమిటీకి పంపుటకు తీర్మానించగా, స్పోర్ట్సు కమిటీ వారి తీర్మానము నెం.16, తేది: 28-12-2016 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించినారు)

**<u>శ్రీ వెణుతురుమిల్లి హరనాధ స్వామి, 33వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-</u>**

65/519- 33వ డివిజనులో కీ.శే. శ్రీ సర్వసిద్ధి రాధాకృష్ణ గారు 6 దశాబ్దములుగా నివసించుచున్నారు. ఆయన గొప్ప శిల్పిగా కీర్త ప్రతిష్టలు పొందియున్నారు. మువ్వల వారి వీధికి ఎదురుగా అప్పలస్వామి క్వారీలో గల కొండ వైపు సందు నందు నివసిస్తున్న ప్రజల కోరిక మేరకు పైన పేర్కొన్న కీ.శే. శ్రీ సర్వసిద్ధి రాధాకృష్ణ గారి పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది. (33వ డివిజన్‌లో గల నివాసస్థులు సంతకములు చేసిన జాబితా జత చేయడమైనది).
(స్పోర్ట్సు కమిటీ వారి తీర్మానము నెం.3, తేది: 28-12-2016తో ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించినారు)

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

66/520- 28వ డివిజనులోని హెచ్.ఐ.జి డ్యూప్లెక్స్ ఏరియాలో నివసించే ప్రజల కోరిక మేరకు ప్రగతి న్యూ హెచ్.ఐ.జి హౌసింగ్ బోర్డు కాలనీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (రి.234/2011) వారు ఏకగ్రీవంగా ఆమోదించి పంపించిన విజ్ఞాపన మేరకు దిగువ ప్రతిపాదించిన వీధి పేర్లను పెట్టమని కార్పోరేషన్ వారిని కోరుతున్నాను.

ఈ ప్రతిపాదనతోపాటు అసోసియేషన్ వారు యిచ్చిన సంతకాల సేకరణలతోకూడిన జాబితా జతపరచడమైనది.

| | | |
|---|---|---|
| 1) HIG Duplex | 368-400 | డా. జి.ఎస్.ఆర్.స్వామి రోడ్డు |
| 2) HIG Duplex | 401-438 | ధనాలకోట కాళేశ్వరరావు రోడ్డు |
| 3) HIG SFS | 439-447 | డా. టి.ఉమామహేశ్వరరావు రోడ్డు |
| 4) HIG SFS | 467-485 | నంబూరు పాండురంగారావు రోడ్డు |
| 5) HIG SFS | 486-504 | వక్కలగడ్డ మోహన్‌రావు రోడ్డు |
| 6) HIG SFS | 505-523 | ఎన్.రాము రోడ్డు |
| 7) HIG SFS | 524-533 | చావా శ్రీహరి ప్రసాద్ రోడ్డు |
| 8) HIG Duplex | 1-14 | శ్రీకృష్ణ మందిరం రోడ్డు |
| 9) HIG Duplex | 15-28 | మంగం పాపారావు రోడ్డు |

(స్టోర్స్ కమిటీ వారి తీర్మానము నెం.4, తేది: 28-12-2016 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించినారు)

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, కో-ఆప్టెడ్ మెంబర్ గారి ప్రతిపాదన:-**

67/521- శ్రీ నందమూరి తారక రామారావు గారు భారతదేశం గర్వించదగ్గ అతికొద్ది మంది మహా నటులలో ప్రముఖుడు "విశ్వ విఖ్యాత నటసార్వభౌమ" బిరుదాంకితుడు. ఖండ ఖండాలలో తెలుగు జాతి గొప్పతనాన్ని చాటి చెప్పిన తెలుగు ప్రజల ఆరాధ్య నటుడు. ఆయన ఉన్నత విద్యాభ్యాసం విజయవాడ నగరంలోని S.R.R. & C.V.R. కళాశాలలో జరిగినది.

శ్రీ నందమూరి తారక రామారావు గారు "మన దేశం" చిత్రం ద్వారా చలన చిత్ర రంగంలో ప్రవేశించి దాదాపు 350 చలన చిత్రాలలో నటించినారు. తెలుగు ప్రజలకు శ్రీ రాముడు, శ్రీ కృష్ణుడు అనగానే స్ఫురించే రూపం శ్రీ నందమూరి తారక రామునిదే. చలనచిత్ర మాధ్యమాన్ని ప్రజలను చైతన్యపరచడానికి వినియోగించుకున్న కళాకోవిదుడు ఎన్.టి.ఆర్. శ్రీ ఎన్.టి.ఆర్. బహుముఖ ప్రజ్ఞాశాలి. కేవలం నటుడి గానే కాదు రచయితగా, నిర్మాతగా మరియు దర్శకుడిగా అసమాన ప్రతిభావంతుడు.

ఎన్నో జాతీయ స్థాయి అవార్డులను, రాష్ట్రపతి అవార్డులను ఇతర ప్రతిష్ఠాత్మక పురస్కారాలను అందుకున్నారు. చలనచిత్ర రంగానికి ఆయన చేసిన సేవలకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారంతో గౌరవించినది. శ్రీ ఎన్.టి.ఆర్. C.N.N. IBN సంస్థ చేసిన "On Line" Polling లో ఈ శతాబ్దపు "భారతీయ మేటి నటుడి" గా ఎన్నికకావడం విశేషం. శ్రీ ఎన్.టి.ఆర్. నటుడిగానే కాదు. సామాజిక సేవాతత్పరుడుగా రాయలసీమ క్షామ నివారణకు "జోలెపట్టి" తెలుగునాడులో ప్రజలను మెల్కొల్పిన మహావ్యక్తి. చైనా యుద్ధ సమయంలో ప్రధానమంత్రి సహాయ నిధి కోసం కళా ప్రదర్శనలు ఇచ్చిన వ్యక్తి. సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేసిన మహావ్యక్తి. ప్రజలు మరచిపోలేని ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.ఆర్. గారి విగ్రహం తుమ్మలపల్లి క్షేత్రయ్య కళా క్షేత్రంలో ఏర్పాటు చేయవలెనని ప్రతిపాదించుచున్నాను.

(స్టోర్స్ కమిటీ వారి తీర్మానము నెం.5, తేది: 28-12-2016 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించినారు)

**శ్రీ భవకుమార్ బొప్పన, 3వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

68/522 - 3వ డివిజను సున్నపుబట్టీల సెంటర్ ప్రాంతంలోని అమ్మ కల్యాణ మండపం నుండి రమేష్ హాస్పిటల్ రోడ్డు మీదుగా 5వ నెంబర్ బస్సులు మరియు వాహనాల రాకపోకలతో నిత్యం రద్దీగా ఉంటుంది. వాడుకలో ఈ మార్గమును రమేష్ హాస్పిటల్ రోడ్డుగా అనేకమంది పిలుస్తూవుంటారు. రమేష్ హాస్పిటల్ చాలాకాలం నుండి ఈ ప్రాంతంలో ఉంటూ అనేక మందికి వైద్య సేవలు అందించడంతోపాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ విజయవాడలోనే ప్రసిద్ధి చెందిన హాస్పిటల్‌గా పేరు పొందింది. కావున ఈ మార్గమును రమేష్ హాస్పిటల్ రోడ్డుగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.
(స్పోర్ట్సు కమిటీ వారి తీర్మానము నెం.6, తేది: 28-12-2016 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించినారు)

**శ్రీ ముప్పా వెంకటేశ్వరరావు, 42వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

69/523 - 42వ డివిజనులో సీతన్నపేటలోని నాగం వారి వీధికీ, CSR రోడ్డుకు మధ్యలో ఒక రోడ్డు కలదు. దీనికి యింత వరకు ఎటువంటి పేరు లేదు. కావున ఆ రోడ్డుకు గత 60 సం.ల నుండి అక్కడ నివసించిన "బోను సూర్యారావు రోడ్డు" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.
(స్పోర్ట్సు కమిటీ వారి తీర్మానము నెం.7, తేది: 28-12-2016 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించినారు)

**శ్రీ జాస్తి సాంబశివరావు, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

70/524 - క్రీస్తురాజపురం రోడ్డు నుండి NH-5 సర్వీసు రోడ్డుకు కలుపు రోడ్డునకు యిప్పటి వరకు ఎటువంటి పేరు లేదు. విజయవాడ నగరంలో ప్రప్రథమంగా కార్డియాక్ హాస్పిటల్ ఏర్పాటు చేసి యిప్పటివరకు అనేకమందికి ప్రాణదానం చేసి వైద్య రంగంలో విశిష్ట సేవలు అందజేస్తున్నటువంటి "రమేష్ హాస్పిటల్" పేరు మీద ఈ రోడ్డుకు "రమేష్ హాస్పిటల్ రోడ్డు" అని నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.
(స్పోర్ట్సు కమిటీ వారి తీర్మానము నెం.8, తేది: 28-12-2016 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించినారు)

**శ్రీమతి బుగతా ఉమా మహేశ్వరి, 56వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

71/525 - 56వ డివిజన్‌లోని వాంబే కాలనీ H-Block వాటర్ ట్యాంక్ రోడ్డునకు " యర్రం రామిరెడ్డి రోడ్డు" గా రోడ్డు పేరు పెట్టుటకు అక్కడి ప్రజలు ఎంతో మంది కోరుచున్నారు.

కావున, ప్రజల అభిప్రాయం మేరకు పై తెల్పిన రోడ్డునకు " యర్రం రామిరెడ్డి రోడ్డు" గా పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను (ఈ ప్రతిపాదన వెనుక వైపు స్థానికులు వారి అభిప్రాయములు తెలియజేయుచూ సంతకములు చేయటమైనది).
(స్పోర్ట్సు కమిటీ వారి తీర్మానము నెం.9, తేది: 28-12-2016 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించినారు)

**శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు, 25వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

72/526- 25వ డివిజనులోని డోరు నెం.10-13-20 to 10-13-112 వరకు గల వీధికి "గుర్రం బుచ్చయ్య గారి వీధి" గా నామకరణం చేయుటకు ప్రజలు అభిప్రాయపడుచున్నారు. కావున ఈ వీధికి ఈ పేరు పెట్టవలసినదిగా కోరుచున్నాను.
(స్పోర్ట్సు కమిటీ వారి తీర్మానము నెం.10, తేది: 28-12-2016 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించినారు)

**శ్రీ జాస్తి సాంబశివ రావు, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

73/527 - 8వ డివిజన్ యందు పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డు నుండి N.H.-16 సర్వీస్ రోడ్డుకు గాయత్రి నగర్, రామచంద్ర నగర్ ఎదురుగా వచ్చు రోడ్డుకు గత అనేక దశాబ్దాలుగా " ఘంటసాల వారి రోడ్డు " గా పిలువబడుచూ, అనేక రిజిష్టర్డ్ దస్తావేజులు మరియు పోస్టల్ డిపార్టుమెంట్ యందు కూడా ఈ రోడ్డుకు " ఘంటసాల వారి రోడ్డు" గా వాడుకలో వున్నది. కావున, ఈ రోడ్డునకు "ఘంటసాల వారి రోడ్డు" గా నామకరణము చేయుటకు ప్రతిపాదించుచూ మున్సిపల్ రికార్డుల యందు కూడా " ఘంటసాల వారి రోడ్డు, గాయత్రీ నగర్" గా నామకరణమును నమోదు చేయవలసినదిగా కోరుచూ అందులకు అవసరమైనటువంటి ఆధారములు జతపర్చటమైనది.

(స్పోర్ట్సు కమిటీ వారి తీర్మానము నెం.12, తేది: 28-12-2016నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించినారు)

74/528 - N.T.R. విగ్రహము వద్ద నుండి మైనేని జంక్షన్ వరకు నిర్మలా కాన్వెంట్ రోడ్డు యందు నిర్మలా హైస్కూల్ పిల్లల రాకపోకలకు చాలా యిబ్బందులు ఎదురగుచున్నవి. నిర్మలా హైస్కూలుకు యువతల తోటీస్ చెప్పుల షాపు ఎదురు N.T.R. విగ్రహము వద్ద నుండి వచ్చు స్కూలు పిల్లల రిక్షాలు, అసలురావటానికి వీలుగా ఒక "U" టర్న్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించటమైనది.

(స్పోర్ట్సు కమిటీ వారి తీర్మానము నెం.20, తేది: 28-12-2016 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించినారు)

75/529 - 8వ డివిజన్ యందు గల అశోక్‌నగర్ యందు డోర్ నెం: 60-19-4 గల వీధికి ఇప్పటి వరకు ఎటువంటి పేరు లేదు. వీధి యందు కేవలం ఇళ్లు మాత్రమే ఉన్నవి. ఈ వీధికి స్థానికులు కోరిన మేరకు "రాటకొండ శ్రీరాఘవ స్ట్రీట్" గా నామకరణం చేయవలసినదిగా అందరకు వీధి అభివృద్ధి నిమిత్తం నగరపాలక సంస్థకు రూ.50,000/- లు విరాళముగా చెల్లించుటకు ముందుకు వచ్చినారు. ఆ వీధికి "రాటకొండ శ్రీరాఘవ స్ట్రీట్" గా నామకరణం చేయుటకు ఎవరూ అభ్యంతరం చెప్పలేదు. కావున, అవసరమగు తీర్మానం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

(స్పోర్ట్సు కమిటీ వారి తీర్మానము నెం.22, తేది: 28-12-2016 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించినారు మరియు సదరు నామకరణము నిమిత్తం రూ.50,000/-లు విరాళముగా నగరపాలక సంస్థ కమీషనర్ గారి పేరుతో సిండికేట్ బ్యాంక్ డి.డి. నెం.288388, తేది: 28-12-2016 ద్వారా చెల్లించినారు)

76/530- 8వ డివిజన్ యందు పటమట ప్రాంతంలో అనేక సంవత్సరములుగా డోరు నెం: 58-4-11/4, 58-4-11/1, 58-4-9, 58-4-14 లు గల వీధి పటమట పంచాయితీలో ఉన్నప్పటి నుండి మరీదు పుల్లారావు వీధిగా పిలువబడుచూ ఆ వీధిలో నివసించువారు ఏ కరస్పాండెన్సు చేసిననూ మరీదు పుల్లారావు వీధిగా పోస్టల్ డిపార్టుమెంటు వారి నుండి అదేవిధముగా మరీదు పుల్లారావు వీధిగా వ్యవహరించుచున్నారు. కావున, అధికారికంగా ఆ వీధికి మరీదు పుల్లారావు వీధిగా అక్కడి ప్రజల వినతి మేరకు తీర్మానం చేయవలసినదిగా కోరటమైనది. ఆ వీధి ప్రజల యొక్క విజ్ఞాపనను జతపరచుచున్నాను.

(స్పోర్ట్సు కమిటీ వారి తీర్మానము నెం.23, తేది: 28-12-2016 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించినారు)

**శ్రీ కోనేరు శ్రీధర్, మేయరు మరియు శ్రీ జాస్తి సాంబశివరావు, 8వ వార్డు మెంబరు గార్లచే ప్రవేశపెట్టబడిన ప్రతిపాదన:-**

77/531 - కృష్ణా జిల్లా ముద్దు బిడ్డ, చలనచిత్ర యుగ పురుషుడు, నటసార్వభౌమ, రాష్ట్ర ముఖ్యమంత్రిగా, పేద, బడుగు, బలహీన వర్గాల ఆరాధ్య దైవమయిన శ్రీ ఎన్.టి.ఆర్ సర్కిల్ వద్ద నుండి సనత్‌నగర్ కార్పోరేషన్ లిమిట్స్ వరకు గల పంటకాలువ రోడ్డుకు డాక్టరు పద్మశ్రీ నందమూరి తారక రామారావు గారి రోడ్డుగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

(స్టోర్ట్సు కమిటీ వారి తీర్మానము నెం.24, తేది: 28-12-2016 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించినారు)

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

అందరు వార్డు మెంబర్లకు, కో-ఆప్షన్ సభ్యులకు మరియు
ఎక్స్-అఫిషియో మెంబర్లకు,

మేయరు గారికి,

డిప్యూటీ మేయరు గారికి,

నకలు:- అందరు సూపరింటెండెంటులకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (ప్రాజెక్ట్సు) గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనర్ గారి టేబుల్‌నకు,
,, నోటీసు బోర్డునకు.

## విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు

***

**శ్రీ చందన సురేష్, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

78/532 - 24వ డివిజన్ యందు నేషనల్ హైవేకు ఆనుకొని గతంలో అప్రోచ్ రోడ్లు ఉండేవి. కానీ నేషనల్ హైవే వెడల్పు చేసే అభివృద్ధి పనుల్లో అప్రోచ్ రోడ్లు పాడైపోయినవి. కావున డొంక రోడ్డు, నల్లగేటు సెంటర్, మెట్లబజార్, గంగానమ్మ గుడి రోడ్డు, ఐతా రాములు రోడ్ల యందు అప్రోచ్ రోడ్లు నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి కొక్కిలిగడ్డ దేవమణి, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదన:-**

79/533 - 59వ డివిజన్ కుందావారి కండ్రిక గ్రామంలో పశువుల హాస్పటల్ ఏర్పాటు కొరకు ఆ యొక్క గ్రామ ప్రజలు దశాబ్దాలుగా ఎదురు చూస్తున్నారు. ఆ గ్రామంలో రైతువారీ పశుపోషణ చేయువారు అధికంగా వున్నారు. కాబట్టి మునిసిపల్ కార్పోరేషన్ వారి స్థలం సర్వే నెం.13 నందు గల 2 ఎకరముల 25 సెంట్ల స్థలం నుండి 10 సెంట్లు షుమారు 500 గజములు "పశువుల హాస్పటల్" కు కేటాయించినచో "పశు సంవర్ధక శాఖ" చే బిల్డింగు నిర్మాణమునకు నిధులు అందుబాటులో కలవు. కావున విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ వారి స్థలం 500 గ.ల స్థలం కేటాయించవలసినదిగా ప్రతిపాదన చేయడమైనది.

**శ్రీ చందన సురేష్, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

80/534 - 24వ డివిజన్ యందు స్వర్గపురి నందు ఎలక్ట్రికల్ క్రిమిటోరియం చిమ్నీ వలన ఆ ప్రాంత నివాస ప్రజలు కాలుష్యమునకు గురి అవుచూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను నగరపాలక సంస్థ కమీషనరు గారు చొరవ తీసుకొని 88K అంశం ద్వారా కౌన్సిల్‌లో ప్రతిపాదించి "76" లక్షల నిధులను మంజూరు చేసినారు. ఆ నిధులతో ఎలక్ట్రికల్ క్రిమిటోరియం సాంకేతిక నైపుణ్యంతో అభివృద్ధి చేయడం జరుగుతుంది. కావున డివిజన్ ప్రజలు అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గతంలో ఇలాంటి కమీషనర్లు అభివృద్ధి విషయంలో చొరవ తీసుకున్నందున 29వ డివిజన్ యందు "ఊర్మిళా సుబ్బారావు నగర్" గా అప్పటి కమీషనర్ గారి పేరును నామకరణం చేయడం జరిగినది. సింగ్‌నగర్ ప్రాంతానికి అప్పటి కమీషనర్ గారి పేరును "అజిత్‌సింగ్ నగర్" గా నామకరణం చేయడం జరిగినది.

కావున మా డివిజన్‌లో ఎన్నో సంవత్సరాలుగా బాధపడుతున్న ప్రజలకు మా సమస్య తీర్చినందుకు గాను మా డివిజన్ ప్రజలు, పెద్దలు కృష్ణలంక, భ్రమరాంబాపురం మలేరియా హాస్పటల్ నందు గల నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ హాలునకు "వీరపాండియన్ నగరపాలక సంస్థ కమ్యూనిటీ హాలు" గా నామకరణం చేయవలెనని డివిజన్ ప్రజలు కోరుకుంటున్నారు. కావున కమ్యూనిటీ హాలుకు కమీషనరు గారి పేరును నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

81/535- విజయవాడ నగరపాలక సంస్థలో కౌన్సిల్ జరిగేటప్పుడు జనగణమన జాతీయ గీతం పాడించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

82/536- 49వ డివిజన్ కంసాలీపేటలో పారిశుధ్యం లోపించినది. రోడ్డు మీద చెత్త చెదారం మరియు కవర్లు ఎగురుట వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి, కంసాలీపేటలో ఒక డంపర్ బిన్ మరియు జె.పి.అపార్టుమెంటు వెనుక వైపు జయలక్ష్మీనగర్‌లో కూడా రోడ్డు చెత్త చెదారంతో నిండి ఉన్నది. కావున, ఆ స్థానంలో కూడా డంపర్ బిన్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

83/537- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరీ పేట బీరువాల కంపెనీ రోడ్డుకి తిన్నగా ఉన్న జయలక్ష్మీనగర్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేక పేద ప్రజలు చాలా ఇబ్బందులు పడుచున్నారు. త్రాగడానికి మంచినీళ్ళు లేక 30 ఇళ్ళ వారు కుళాయి కనెక్షన్ కొరకు డబ్బులు కట్టినారు. తక్షణమే వీరికి అండర్ గ్రౌండు డ్రైనేజీ లైను మరియు వాటర్ పైపు లైను ఏర్పాటుచేసి, వారి ఇబ్బందులు తొలగించినట్లయితే కార్పోరేషన్ వారికి కూడా తగిన ఆదాయం వస్తుంది. కావున, తక్షణమే ఈ పనులకు తగిన ఏర్పాట్లు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

84/538- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరీ పేట రైల్వే గేటు దగ్గర నుండి 30 అడుగుల రోడ్డును ఎర్ర కట్ట ధనేకుల వెంకటేశ్వర ర్యాంపు వరకు ఎక్స్‌టెన్షన్ చేయవలసినదిగా కౌన్సిల్ వారికి ప్రతిపాదించడమైనది. రాజధానిలో ఉన్నప్పటికీ, ఆ ప్రాంత ప్రజలకి కనీసం బస్సు సౌకర్యం లేదు. కావున, ఇది మాష్టర్ ప్లాన్‌లో లేకపోయినా కౌన్సిల్‌లో ఆమోదిస్తే బాగుంటుంది. ఆ ప్రాంత వాసులు రోడ్డుకు ఇరు ప్రక్కలా చాలావరకు ఆక్రమించేశారు. కావున దయచేసి ఈ రోడ్డును 30 అడుగులుచేసి ఈ ప్రాంతానికి బస్సు సౌకర్యం కల్పించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి దేవినేని అపర్ణ, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

85/539- 2వ డివిజన్ పరిధిలోని APIIC కాలనీ రోడ్లు బాగా లోతట్టుగా అయినవి. కాబట్టి రోడ్లను మెరకలేపి బి.టి. వేయించవలసినదిగా కాలనీ వారు కోరుతూ ప్రతిపాదించడమైనది.

86/540- 2వ డివిజన్ పరిధిలో భారతీనగర్ మెయిన్ రోడ్డు చివర పంట కాలువ కల్వర్టు దాటిన తరువాత పద్మశ్రీ గద్దే గారికి (RS No.382/2) సంబంధించిన స్థలము గలదు. దీని గుండా 125 మీటర్ల మేర మెయిన్ రోడ్డుకు 60 అడుగుల మాష్టరు ప్లాన్ వుంది. దీనికి సమాంతరముగా ఇంకా 32 అడుగుల రోడ్డు శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ 60 అడుగుల రోడ్డు, మహానాడు 100 అడుగుల రోడ్డు, ఇంకా ఇతర రోడ్లు వున్నవి, కాబట్టి వీరి స్థలము గుండా వెళ్ళు రోడ్డుకు అంత ప్రాముఖ్యత లేదు కాబట్టి ఈ రోడ్డును మెయిన్ రోడ్డుకు ఎక్స్‌టెన్షన్ నుండి మినహాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

87/541- 2వ డివిజన్ కర్నెస్సీనగర్‌లోని దండే విఘ్నేశ్వర రావు వీధి, చివర ఎన్.హెచ్.5, సర్వీసు రోడ్డుకు కలవాల్సి వుంది. కానీ అక్కడ ఎవరో కొంత మేర రోడ్డును ఆక్రమించి స్థానిక ప్రజలకు ఇబ్బంది కల్గించుచున్నారు, యిది 10 సంవత్సరముల నుండి జరుగుచున్నది. ప్రస్తుతం కోర్టు నుండి ఎలాంటి అభ్యంతరము లేదు కాబట్టి, ఈ రోడ్డును వెంటనే కలుపవలసినదిగా కాలనీ వారి కోరిక మేరకు ప్రతిపాదించడమైనది. ఇందుకు సంబంధించి కాలనీ వారి అభ్యర్థన కూడా దాఖలు చేస్తున్నాను.

**శ్రీ చందన సురేష్, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

88/542- నగరపాలక సంస్థకు చెందిన అన్ని మున్సిపల్ హైస్కూళ్ళల్లో 10వ తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక స్టడీ అవర్స్‌పెట్టి వాళ్ళకు నగరపాలక సంస్థ ద్వారా పౌష్టికాహారము మరియు స్నాక్స్ ఇప్పించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ జి.వి. నరసింహారావు, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

89/543- గత సంవత్సర కాలముగా కృష్ణలంక ప్రాంత ప్రజలకు యిబ్బంది కల్గిస్తున్న ఫీడర్ రోడ్డు సమస్యను (స్వర్గపురి నుండి స్క్యూ బ్రిడ్జి వరకు) గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారాచంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకొనివెళ్ళి, ఫీడర్ రోడ్డు అభివృద్ధికి సుమారు 3 కోట్ల 75 లక్షల రూపాయలు స్పెషల్ గ్రాంటు జి.ఓ. ని తీసుకొనివచ్చి, కృష్ణలంక ప్రాంత ప్రజలకు ఎంతో ప్రధానమైన సమస్యను పరిష్కరించినందుకు, ఆ ఫీడరు రోడ్డు (స్వర్గపురి రోడ్డు నుండి స్క్యూ బ్రిడ్జి వరకు) వరకు గల రోడ్డుకు స్థానిక తూర్పు నియోజక వర్గ ఎం.ఎల్.ఏ., గారు అయిన గౌరవనీయులు శ్రీ గద్దె రామ్మోహన్ గారి పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి బట్టిపాటి సంధ్యారాణి, 29వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

90/544- 29వ డివిజన్ యందు కొత్తగా నిర్మిస్తున్న కళ్యాణ మండపం పనులు స్లాబ్‌వేసి సగంలో పనులు ఆగిపోయినవి. కావున, వీలైనంత త్వరగా కళ్యాణ మండపము నిర్మించి, పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకురావలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

91/545- 14వ డివిజన్‌లో RS No.39, 36, 45, 40, 35, 41, 42, 56, 55, 54, 53, 49, 48, 46, 47, 50 గా గల ప్రాంతాలలో కొత్తగా ఇరుకు ప్రాంతంగా (congested area) నిర్ణయించినందున, సదరు ప్రాంతంలో 100 అడుగుల వెడల్పుగా గల NH No. పాతది (5), కొత్త NH No.229 మరియు దానికి అనుసంధానముగా క్రింద 50 అడుగుల ఫీడర్ రోడ్డు, రామలింగేశ్వర నగర్ ప్రధాన రహదారి ప్రస్తుతం 50 అడుగుల రహదారిగా మాస్టర్ ప్లాన్ నందు 100 అడుగుల రహదారి గాను అంతర్గత రోడ్లు, 30 అడుగుల రహదారులు గాను కొత్తగా సదరు ప్రాంతము నందు కృష్ణా నదికి దక్షిణ గోడకు ఉత్తరం వైపున సుమారు 60 అడుగుల రోడ్డు ఏర్పాటు కాబోతున్నందున పై విషయాలన్నీ పరిగణనలోనికి తీసుకొని పైన ఉదహరించినటువంటి సర్వే నెంబర్లలో వున్న ప్రాంతం మొత్తాన్ని ఇరుకు ప్రాంతం (congested area) నుండి మినహాయించవలసినదిగా మరియు 14% Open Space Charges లేకుండా బహుళ అంతస్తులకు అనుమతిని మంజూరుచేస్తూ డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, గుంటూరు వారికి విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ ద్వారా ప్రతిపాదనచేసి పంపించవలసినదిగా ప్రతిపాదించటమైనది.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

92/546- 28వ డివిజన్‌లోని పోలీస్ కాలనీలోని నేతాజీ స్కూల్ రోడ్డులో మెయిన్ రోడ్డు మరియు 8 లింక్ రోడ్లలో మంచి నీటి డిస్ట్రిబ్యూషన్ పైప్ లేనందున ప్రజల అవసరార్థం క్రొత్త పైపు లైన్లు వేయాలని ప్రతిపాదించటమైనది.

93/547- 28వ డివిజన్‌లోని దర్గా ప్రాంతంలో మైనార్టీలకు సంబంధించిన ప్రాచీన ప్రాంతం నుండి పేరు కలిగిన దర్గా ఎదురు రోడ్డు అధ్వాన్నముగా వున్నది. ఆ దర్గాకు విజయవాడ నగరం నుండి ప్రజలు కుల మతాలకు అతీతంగా దర్గాను సందర్శించెదరు. కావున, ఆ దర్గా ఎదురు రోడ్డు సిమెంటు రోడ్డుగా నిర్మించాలని కోరుతూ ప్రతిపాదించటమైనది.

94/548- 28వ డివిజన్ ప్రాంతంలోని పోలీస్ కాలనీ పరిధిలో మొత్తం రోడ్లలో సైడ్ డ్రైన్స్ నిర్మించలేదు. కావున, ఆ ప్రాంతంలో రోడ్లను సర్వేచేసి సైడ్ డ్రైన్స్ నిర్మించాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

95/549- 28వ డివిజన్‌లో క్రాంబ్వే రోడ్డు చివర భాగాన అండర్ గ్రౌండ్ డ్రైనేజి పంప్ సంప్‌లు ఏర్పాటు చేశారు. కానీ, దక్షిణ భాగాన ప్రహరీ గోడ నిర్మించలేదు. కావున, ఆ ప్రాంతంలో స్కూల్ వున్నందున పిల్లలకు ఇబ్బంది కలుగుతున్నది. కావున, ఆ ప్రాంతంలో చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి రక్షణ కల్పించవలసినదిగా కోరుచున్నాను.

****

**<u>ది.21-02-2017 మంగళవారం ఉదయం గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు</u>**

96/550- దరఖాస్తుదారు 1) శ్రీ నర్రావుల వెంకట రమణ - తండ్రి: కన్నయ్య, 2) శ్రీమతి నర్రావుల పద్మ - భర్త: శ్రీ వెంకట రమణ, 3) కుమారి నర్రావుల అలేఖ్య - తండ్రి: శ్రీ వెంకట రమణ, 4) కుమారి నర్రావుల అమూల్య - తండ్రి: శ్రీ వెంకట రమణ తమ దరఖాస్తులో పటమటలోని ఆర్.ఎస్.నెం.199/1, 197/7G, యనమలకుదురు లాకుల రోడ్డు, పటమటలోని మొత్తం 1647.67 చ.మీ. ల స్థలమును నివాస ఉపయోగం నుండి వాణిజ్య ఉపయోగమునకు భూమి వినియోగ మార్పిడి చేయవలసినదిగా కోరియున్నారు.

టౌన్ సర్వేయరు గారి రిమార్కుల ప్రకారం సదరు స్థలం మొత్తం 1647.67 చ.మీ. లు ఆర్.ఎస్.నెం.199/1, 197/7G, యనమలకుదురు లాకుల రోడ్డు, పటమటలో వున్నది. సదరు స్థలం తూర్పు వైపు రోడ్డు ప్రస్తుతం 70'-0" గా వున్నది. సదరు రోడ్డును 80'-0" అడుగుల వెడల్పు చేయుటకుగాను అర్జీదారుని స్థలములో 41.84 చ.గ. లు స్థలము మినహాయించి ప్లాను నందు చూపించినారు. సదరు రోడ్డు మాస్టరు ప్లాను ప్రకారం ZDP రోడ్డుగా వున్నది. మొత్తం ప్రైవేటు స్థలం మొత్తం 1647.67 చ.మీ.ల స్థలం ఆర్.ఎస్.నెం.199/1, యనమలకుదురు లాకుల రోడ్డు, పటమటలో వున్నట్లు సదరు స్థలములో ప్రభుత్వ భూమి ఆక్రమణ ఏదియూ లేనట్లు మరియు కొలతలు, రోడ్డు కొలతలు రికార్డుల ప్రకారం మరియు నేలపై సరిపోయినట్లు తెలిపియున్నారు.

జోనల్ డెవలప్‌మెంట్ ప్లాను (ZDP) ప్రకారం సదరు స్థలం నివాస ఉపయోగముగా మార్క్ చేయబడినది. ప్రస్తుతం సదరు ఏరియా వాణిజ్య భవనాల నిర్మాణములతో అభివృద్ధి చెంది వున్నది. గతంలో చాలా కాలం క్రితం నివాస వినియోగముగా ఉపయోగించబడి వున్నది. సదరు స్థలం వాణిజ్య యోగ్యంగా చేయు అవకాశం వున్నది.

ఇందుపై ఆర్.ఎస్.నెం.199/1, 197/7G, యనమలకుదురు లాకుల రోడ్డు, పటమట లోని మొత్తం 1647.67 చ.మీ.ల స్థలం దరఖాస్తుదారులు కోరిన విధంగా నివాస వినియోగం నుండి వాణిజ్య వినియోగమునకు భూ వినియోగ మార్పిడి చేయుటకు నిర్ణీత ఫీజు వసూలు చేసి కమీషనరు, సి.ఆర్.డి.ఏ., విజయవాడ వారికి ది.7-10-2015న లేఖ వ్రాయుగా, కమీషనరు, సి.ఆర్.డి.ఏ., వారు నెం.AP.CRDA-11025/5/2016-AD.9, ది.25-5-2016 గల లేఖలో ప్రభుత్వం వారు G.O.Ms.No.95 MA&UD వారు 23-4-2016 గల ఉత్తర్వులలో భూ వినియోగ మార్పిడి అధికారాలను AP.CRDA వారికి డెలిగేట్ చేసినట్లు తెలియజేసినారు. మరియు Rc.No.CLU/ZAD/1236/2015/VJA, ది.29-9-2016 లేఖ ద్వారా భూ వినియోగ మార్పిడి (CLU) దరఖాస్తులను నిర్ణీత ఫార్మేట్లలో పూర్తిచేసి ఈ క్రింద తెలిపిన వాటితో ప్రతిపాదన పంపవలసినదిగా కోరియున్నారు.

1) కౌన్సిల్ తీర్మానము.

కావున R.S.No.199/1, 197/7G, యనమలకుదురు లాకుల రోడ్డు, పటమటలోని మొత్తం 1647.67 చ.మీ.ల స్థలం దరఖాస్తుదారులు శ్రీ నర్రావుల వెంకట రమణ మరియు ఇతరులు కోరిన విధంగా నివాస ఉపయోగం నుండి వాణిజ్య ఉపయోగమునకు భూమి వినియోగ మార్పిడి చేయుటకు ప్రతిపాదనను కమీషనరు,

సి.ఆర్.డి.ఏ వారికి పంపుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.G1-140280/2015)

97/551- దరఖాస్తుదారులు శ్రీమతి కె.గిరిజ, భర్త: శ్రీ కె.నాగేశ్వర రావు, M/s సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ తమ దరఖాస్తులో పటమటలోని ఆర్.ఎస్.నెం.35/2(పార్టు) డోర్ నెం.61-2-402, రామలింగేశ్వరనగర్, పటమటలోని మొత్తం 6069.36 చ.మీ.ల స్థలమును పబ్లిక్ మరియు సెమీ పబ్లిక్ ఉపయోగం నుండి నివాస ఉపయోగమునకు భూమి వినియోగమార్పిడి చేయవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై తెలియచేయునది సదరు స్థలము మొత్తం 6069.36 చ.మీ.లు, ఆర్.ఎస్.నెం.35/2(పార్టు) డోర్ నెం.61-2-402, రామలింగేశ్వరనగర్, పటమటలో వున్నది. సదరు స్థలము ఉత్తరం వైపు బి.టి.రోడ్డు మరియు పడమరవైపు సిమెంటు రోడ్డు వున్నవి. సదరు రోడ్డు మాస్టరు ప్లాను ప్రకారం ZDP రోడ్డుగా వున్నది. టౌన్ సర్వేయర్ గారి రిమార్కుల ప్రకారం మొత్తం ప్రయివేటు స్థలం 6069.36 చ.మీ. ఆర్.ఎస్. నెం.35/2(పార్టు) డోర్ నెం.61-2-402, రామలింగేశ్వరనగర్ పటమటలో వున్నట్లు సదరు స్థలములో ప్రభుత్వ భూమి ఆక్రమణ ఏదియూ లేనట్లు మరియు కొలతలు, రోడ్డు కొలతలు రికార్డుల ప్రకారం మరియు నేలపై సరిపోయివున్నట్లు తెలిపివున్నారు.

జోనల్ డెవలప్‌మెంట్ ప్లాన్ (ZDP) ప్రకారం సదరు స్థలము పబ్లిక్ మరియు సెమీ పబ్లిక్ ఉపయోగంగా మార్క్ చేయబడినది మరియు సదరు స్థలము ఉత్తరం వైపు బి.టి.రోడ్డు మరియు పడమరవైపు సిమెంటు రోడ్డు వున్నవి. సదరు రోడ్డు స్థలమునకు దారి కలిగివున్నది. సదరు ఏరియా నివాస భవనాల నిర్మాణంలో అభివృద్ధి చెందివున్నది. గతంలో పబ్లిక్ మరియు సెమీ పబ్లిక్ యోగ్యముగా ఉపయోగించబడివున్నది. సదరు స్థలము నివాసయోగ్యంగా చేయు అవకాశం వున్నది.

ది.23-4-16 గల ప్రభుత్వము వారి ఉత్తర్వులు నెం.95 యం.ఏ & యు.డి డిపార్టుమెంటు వారు భూ వినియోగ మార్పిడిచేయు అధికారము, ఎగ్జిక్యూటివ్ కమిటీ, ఎ.పి. సి.ఆర్.డి.ఏ వారికి బదలాయించియున్నారు.

అందుపై విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ రిజల్యూషన్ నెం.5/354, ది.25-11-16 ద్వారా సదరు ప్రతిపాదనను ప్రభుత్వమునకు పంపుటకు అనుమతి పొంది దానిని A.P.C.R.D.A వారికి పంపడమైనది. తదుపరి A.P.C.R.D.A వారు ప్రభుత్వ మెమో నెం.31738/H1/2011-4, ది.13-07-2012 ప్రకారము సవివరమైన రిపోర్టు సమర్పించవలసినదిగా కోరియున్నారు.

సదరు స్థలము మాస్టరు ప్లాను ప్రకారము పబ్లిక్ మరియు సెమీ పబ్లిక్ ప్రాంతముగా ఉన్నదనియు దానిని రెసిడెన్షియల్‌గా మార్పు చేయుటకు గవర్నమెంటు మెమో నెం.31738/H1/2011-4, ది.13-07-2012లోని ఈ క్రింది మార్గదర్శకాలు పరిశీలించవలసియున్నదని తెలిపియున్నారు.

ఎ) నగరపాలక సంస్థలో సాధారణ నిధుల నుండి భూసేకరణ చేయుట.

బి) నగరపాలక సంస్థలో BPS & LRS నిధుల నుండి భూసేకరణ చేయుట.

సి) నగరపాలక సంస్థలో 14% open space నిధుల నుండి భూసేకరణ చేయుట.

డి) భూమి యజమానులకు TDR బాండును ఇచ్చి ప్రజల ఉపయోగార్థము ఆ భూమిని సేకరించుట.

ఇ) పై నాలుగు విధములుగా మాస్టరు ప్లాను అమలులోకి వచ్చిన 10 సంవత్సరములలోపు భూ సేకరణ చేయలేకపోయిన ఎడల తదుపరి చివర దశగా సదరు భూమిని రెసిడెన్షియల్ ప్రాంతముగా మార్పు చేయుటకు సిఫార్సు చేయవలసియున్నది.

మాస్టరు ప్లాను ఆమోదము పొంది 10 సంవత్సరములు పూర్తి అయినందున మునిసిపల్ కార్పోరేషన్ వారు తనంతట తానే భూమార్పిడి ప్రతిపాదనలు చేయవచ్చు. సదరు అంశముపై తిరిగి కౌన్సిల్ వారి అనుమతి పొందవలసియున్నది. మరియు రివైజ్డు కౌన్సిల్ తీర్మానపు కాపీని A.P.C.R.D.A వారికి పంపవలసియున్నది.

కావున, పటమట ఆర్.ఎస్.నెం.35/2(పార్టు)లోని మొత్తం 6069.36 చ.మీ.ల స్థలము దరఖాస్తుదారులు కోరిన విధంగా పబ్లిక్ మరియు సెమీ పబ్లిక్ ఉపయోగం నుండి నివాస వినియోగమునకు భూ వినియోగ మార్పిడి చేయుటకు కమీషనరు, CRDA వారికి రివైజ్డు కౌన్సిల్ వారి తీర్మానమును పంపుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్సి.జి2-117653/2016)

98/552- దరఖాస్తుదారులు శ్రీ నాదెళ్ళ ఫణి, మేనేజింగ్ పార్టనర్, వి.బి.సి. డెవలపర్స్ వారు తమ దరఖాస్తులో గురునానక్ నగర్, అంబేద్కర్ కాలనీ, 3వ లైను ఆర్.ఎస్.నెం.395/3, డోర్ నెం.54-20/6-9 లోని మొత్తము 734.44 చ.మీ. స్థలమును నివాస ఉపయోగము నుండి వాణిజ్య (కమర్షియల్) ఉపయోగమునకు వినియోగ మార్పిడి చేయవలసినదిగా కోరియున్నారు.

ఇందుపై తెలియచేయునది సదరు స్థలము గుణదల గ్రామములోని రీ.సర్వే నెం.395/3 నందు భాగము అయి Dry land గా సర్వే రికార్డులయందు వున్నది. సదరు స్థలము విస్తీర్ణము 878.42 చ.గ.లు లేక 734.44 చ.మీ.లు అయివున్నది. ప్రతిపాదిత స్థలమునకు పడమర వైపున గల ఆంధ్రా లయోల కళాశాల రోడ్డు వెడల్పు సదరు స్థలము వద్ద ఉత్తరం వైపు 82'-0", దక్షిణం వైపు 80'-0" అడుగులు అయి వున్నది మరియు ఉత్తరం వైపున గల రోడ్డు వెడల్పు తూర్పు వైపు 29'-6" + 1'-0" = 30'-6", పడమర వైపు 31'-6" అయి వున్నది. ప్రతిపాదిత స్థలమునందు ఏ విధమైన ప్రభుత్వ భూమి ఆక్రమణ లేదు.

జోనల్ డెవలప్మెంట్ ప్లాన్ (ZDP) ప్రకారం సదరు స్థలము రెసిడెన్షియల్ ఉపయోగంగా మార్క్ చేయబడినది. సదరు ఏరియా వాణిజ్య భవనాల నిర్మాణాలతో అభివృద్ధి చెందివున్నది. గతంలో చాలా కాలం క్రితం నివాసయోగ్యముగా ఉపయోగించబడి వున్నది. సదరు స్థలము వాణిజ్య యోగ్యంగా చేయు అవకాశం వున్నది.

ఇందుపై గుణదల ఆర్.ఏస్.నెం.395/3లోని మొత్తం 878.42 చ.గ.లు లేక 734.44 చ.మీ.లు స్థలము దరఖాస్తుదారులు కోరిన విధంగా నివాస వినియోగం నుండి వాణిజ్య వినియోగమునకు భూ వినియోగ మార్పిడి చేయుటకు కమీషనర్, CRDA వారు నెం.CRDA-11025/5/2016-AD.9, ది.25.5.2016 గల లేఖలో ప్రభుత్వం వారు G.O.Ms.No.95 M.A. & U.D. వారి ది.23.4.2016 గల ఉత్తర్వులలో భూ వినియోగమార్పిడి అధికారాలను CRDA పరిధిలో CRDA వారికి డెలిగేట్ చేసి వున్నట్లు తెలుపుచూ భూ వినియోగమార్పిడి (CLU) దరఖాస్తులను నిర్ణీత ఫార్మెట్లలో పూర్తిచేసి ఈ క్రింద తెలిపిన వాటితో ప్రతిపాదన పంపవలసినదిగా కోరివున్నారు.

1. కౌన్సిల్ తీర్మానము.
2. ట్రాఫిక్ అసెస్మెంట్ రిపోర్టు.

కావున, గుణదల ఆర్.ఏస్.నెం.395/3లోని డోర్ నెం.54-20/6-9 మొత్తం 878.42 చ.గ.లు లేక 734.44 చ.మీ.లు స్థలము దరఖాస్తుదారుడైన శ్రీ నాదెళ్ళ ఫణి, మేనేజింగ్ పార్టనర్, వి.బి.సి. డెవలపర్స్ వారు కోరిన విధంగా నివాస ఉపయోగం నుండి వాణిజ్య ఉపయోగమునకు భూమి వినియోగ మార్పిడి చేయుటకు ప్రతిపాదనను

కమీషనరు, CRDA వారికి పంపుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి2-124883/2016)

99/553- దరఖాస్తుదారులు శ్రీ వల్లూరు వెంకట రామకృష్ణ, తండ్రి: లేటు వి.వెంకటేశ్వర రావు తమ దరఖాస్తులో పటమటలంకలోని ఎన్.టి.ఎస్. నెం.71 పార్టు (పాతది), ఎన్.టి.ఎస్. నెం.1258 పార్టు (కొత్తది) సమీప డోర్ నెం.40-5-6ఎ, రెసిడెన్షియల్ రిక్రియేషన్ (పార్కు) ఉపయోగం నుండి వాణిజ్య (కమర్షియల్) ఉపయోగమునకు భూమి వినియోగ మార్పిడి చేయవలసినదిగా కోరియున్నారు.

ఇందుపై టౌన్ సర్వేయర్ గారి రిమార్కుల ప్రకారం మొత్తం ప్రైవేట్ స్థలముగా వున్నది. సదరు స్థలము భూమి తనిఖీ చేయగా, మొత్తము ఎకరాలు 3.61 సెంట్లు మరియు 14609.6 చ.మీ. లుగా వున్నది. డిటైల్డ్ టౌన్ సర్వే ప్రకారము రెవెన్యూ వార్డు నెం.11, బ్లాకు నెం.23, ఎన్.టి.ఎస్. నెం.1258 అయి ప్రైవేటు స్థలముగా పటమటలంకలో వున్నది. ప్రతిపాదిత స్థలమునకు తూర్పు వైపున గల రోడ్డు వెడల్పు ఉత్తరం వైపు 49'-6" మరియు దక్షిణం వైపు 35'-6" మరియు దక్షిణం వైపున గల రోడ్డు వెడల్పు తూర్పు భాగములో 41'-0" మరియు పడమర భాగములో 40'-9" మరియు పడమర వైపున గల రోడ్డు వెడల్పు ఉత్తరం వైపు 23'-0" మరియు దక్షిణం వైపు 20'-0" వున్నది. సదరు స్థలములో ప్రభుత్వ భూమి ఆక్రమణ ఏదియూ లేనట్లు మరియు కొలతలు, రోడ్డు కొలతలు రికార్డుల ప్రకారం మరియు నేలపై సరిపోయినట్లు తెలిపియున్నారు.

జోనల్ డెవలప్‌మెంట్ ప్లాన్ (ZDP) ప్రకారం సదరు స్థలము రెసిడెన్షియల్ ఉపయోగంగా మార్క్ చేయబడినది. మరియు సదరు స్థలము సమీపములో చిన్న షాపులు కూడా వున్నవనియూ, అభివృద్ధి చెందిన రోడ్డు కలిగి మరియు సదరు రోడ్డు మాస్టరు ప్లాను ప్రకారం భవిష్యత్తులో సదరు స్థలము నుండి 297.45 చ.మీ. స్థలము నుండి రోడ్డు వెడల్పు చేయుటకు తీసుకొనబడునని తెలియజేయడమైనది. సదరు రోడ్డు స్థలమునకు దారి కలిగివున్నది. సదరు ఏరియా వాణిజ్య భవనాల నిర్మాణములో అభివృద్ధి చెందివున్నది. గతంలో చాలా కాలం క్రితం నివాస యోగ్యముగా ఉపయోగించబడివున్నది. సదరు స్థలము వాణజ్యయోగ్యముగా చేయు అవకాశము వున్నది.

సదరు దరఖాస్తును కమీషనర్, సి.ఆర్.డి.ఏ., వారు నెం.CLU/APO/444/2015, Dt.05-01-2017 గల లేఖలో ప్రభుత్వము వారు Memo No.31738/H1/2011-4, Dt.13-07-2012 ద్వారా జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారము కౌన్సిల్ వారి ఆమోదము తెలుపుతూ తీర్మానించబడిన తీర్మానము కాపీని జతపరచి కమీషనర్, AP, CRDA వారికి భూ వినియోగ మార్పిడి (CLU) దరఖాస్తులను పంపవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై డిటైల్డ్ టౌన్ సర్వే ప్రకారము రెవెన్యూ వార్డు నెం.11, బ్లాకు నెం.23, ఎన్.టి.ఎస్. నెం.1258 అయి ప్రైవేటు స్థలముగా పటమటలంకలోని మొత్తము ఎకరాలు 3.61 సెంట్లు మరియు 14609.6 చ.మీ. లు స్థలము దరఖాస్తుదారులు కోరిన విధంగా నివాస వినియోగం నుండి వాణిజ్య వినియోగమునకు భూ వినియోగ మార్పిడి చేయుటకు నిర్ణీత ఫీజు వసూలుచేసి కమీషనరు, సి.ఆర్.డి.ఏ. వారికి పంపుటకు నిర్ణీత ఫార్మేట్లలో పూర్తిచేసి ఈ క్రింది తెలిపిన వాటితో ప్రతిపాదన పంపవలసివున్నది.

1. కౌన్సిల్ తీర్మానము
2. ట్రాఫిక్ అసెస్మెంట్ రిపోర్టు.

కావున, పటమటలంకలోని ఎన్.టి.ఎస్. నెం.1258 అయి ప్రైవేటు స్థలముగా పటమటలంకలోని మొత్తము ఎకరాలు 3.61 సెంట్లు మరియు 14609.6 చ.మీ.లు స్థలము శ్రీ వల్లూరు వెంకట రామకృష్ణ, తండ్రి: లేటు వి.వెంకటేశ్వర రావు కోరిన విధంగా

రెసిడెన్షియల్ ఉపయోగము నుండి వాణిజ్య (కమర్షియల్) ఉపయోగమునకు భూమి వినియోగ మార్పిడి చేయుటకు ప్రతిపాదనను కమీషనరు, CRDA వారికి పంపుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుతూ ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి2-115000/2015)

100/554- విజయవాడ నగరపాలక సంస్థ తీర్మానము నెం.324, తేది: 03-11-2015 ద్వారా విజయవాడ నగరము నందు భారత ప్రభుత్వము చేపట్టిన అమృత్ పథకము అమలు చేయుటకు గౌరవ కౌన్సిల్ వారు ఆమోదము తెలపడమైనది. ఈ అమృత్ పథకము నందు ప్రాధాన్యతా క్రమములో మంచినీటి సరఫరా, భూగర్భ మురుగు నీటి సరఫరా, స్టారమ్ వాటర్ డ్రైన్స్, అర్బన్ ట్రాన్స్‌పోర్టేషన్ సదుపాయముల అభివృద్ధి పనులు చేపట్టబడును. భారత ప్రభుత్వ సూచనల మేరకు వీటితోపాటు పార్కుల అభివృద్ధి కూడా చేపట్టవలసియున్నది.

ఈ క్రమములో మేనేజింగ్ డైరెక్టర్, ఎ.పి.యు.ఎఫ్.ఐ.డి.సి. మరియు స్టేట్ మిషన్ డైరెక్టరు, అమృత్ వారు 2016-2017 ఆర్థిక సంవత్సరము నందు అమృత్ పథకం క్రింద అమలు చేయవలసిన సంస్కరణల మైలు రాళ్లను అనెక్జరు-1 తో పొందుపరచి, సవరించిన రోడ్డు మ్యాప్ కొరకు మేనేజింగ్ డైరెక్టరు, ఎ.పి.యు.ఎఫ్.ఐ.డి.సి., గుంటూరు వారి లేఖ సంఖ్య 26/AMRUT/Reforms/2017, తేది: 25-01-2017 ద్వారా తెలియచేసినారు. ఈ సంస్కరణల అమలు కొరకు నగరపాలక సంస్థ తీసుకొన్న చర్యలు కాల పరిమితులు మరియు వాటికి సంబంధించిన పత్రములు సమర్పించ వలసియున్నది.

ఈ క్రమములో అమృత్ మిషన్ నగరములన్నీ 2016-2017 ఆర్థిక సంవత్సరములో క్రెడిట్ రేటింగు అను మైలు రాయిని అధిగమించవలసియున్నది. ఈ క్రెడిట్ రేటింగ్ అనునది స్థానిక సంస్థకు సంబంధించిన ఆర్థిక స్థితిగతులలోని ప్రమాదాలను (క్రెడిట్ రిస్కులు) విశ్లేషించుటకు ఉపయోగపడును. స్థానిక సంస్థ యొక్క ఆర్థిక విలువను అంచనా వేయుట ఈ క్రెడిట్ రేటింగ్ యొక్క లక్ష్యము. అమృత్ నందు 2016-2017 ఆర్థిక సంవత్సరములో సంస్కరణల అమలుకు ఇచ్చు ప్రోత్సాహకాల టూల్ కిట్‌ను టౌను అండ్ కంట్రీ ప్లానింగు ఆర్గనైజేషన్, పట్టణాభివృద్ధి సంస్థ మరియు భారత ప్రభుత్వము వారు తయారు చేయడమైనది. స్థానిక సంస్థ క్రెడిట్ విలువ మరియు రేటింగు విశ్లేషించుటకు I.C.R.A సంస్థను గుర్తించి వారికి ఈ పనిని అప్పగించుటకు సదరు స్థానిక సంస్థ యొక్క ఆమోదము (Resolution) కావలసియున్నది.

అమృత్ నగరముల తరపున ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషను వారు ఈ క్రెడిట్ రేటింగు విశ్లేషణ చేయుటకు కొన్ని సంస్థలను గుర్తించి వారికి పనిని అప్పగించుట ద్వారా రాష్ట్రములోని అమృత్ నగరములలో ఏక రూపత కొరకు (uniformity) చర్యలు తీసుకొనడమైనది. ఎ.పి.యు.ఎఫ్.ఐ.డి.సి.వారు గుర్తించి, నియమించిన కన్సల్‌టెన్సీ సంస్థలను అనెక్జర్ -1 ద్వారా తెలియచేయడమైనది. ఈ అనెక్జర్ ద్వారా ఎ.పి.యు.ఎఫ్.ఐ.డి.సి. వారు, విజయవాడ నగరపాలక సంస్థకు I.C.R.A. అను కన్సల్‌టెన్సీ సంస్థను నియమించడమైనదని తెలియపరచినారు. ఈ సంస్థకు చెల్లించవలసిన కన్సల్‌టెన్సీ చార్జీలను ఎ.పి.యు.ఎఫ్. ఐ.డి.సి. వారు చెల్లించెదరు. ఈ నియామకమును ఆమోదిస్తూ కౌన్సిలు వారు రిజల్యూషన్ ఆమోదించి, ఎ.పి.యు.ఎఫ్.ఐ.డి.సి. వారికి పంపవలసి యున్నది అని ఎ.పి.యు.ఎఫ్.ఐ.డి.సి., గుంటూరు వారి లేఖ సంఖ్య 26/AMRUT/Reforms/2017, తేది: 25-01-2017 ద్వారా తెలియజేయడమైనది.

కావున, పైన పేర్కొన్న విషయమును కౌన్సిలు వారి ఆమోదము కొరకు ముందుంచడమైనది.
(Rc.E9-134307/2015)

101/555- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 14వ ఆర్థిక సంఘం 2015-16 సంవత్సరము నిధులతో ఈ క్రింది పనులను చేపట్టుటకుగాను ADP ను C.R.No.107/107, Dt.04-04-2016 ద్వారా ఆమోదించి CDMA Proceedings No.5946/2016-B4-33, Dt.27-6-2016 ద్వారా అనుమతి పొందుట జరిగినది.

| Sl. No. | Name of the work | Estimate Amount (Rs.in Lakhs) |
|---|---|---|
| 1 | Construction of GLSR in 32nd Division Hill area. | 125.00 |
| 2 | Construction of GLSR in 25th Division. | 150.00 |
| 3 | Providing Gravity Main from Gangireddula Dibba filtration plant to various reservoirs in Vijayawada East Constituency. | 734.00 |
| 4 | Providing DI/DF valves on outlet pipes and Air valves on distribution pipelines. | 60.00 |
| 5 | Replacement of old RCC pipeline with HDPE pipeline in Andhra Ratna Road in 42nd Division. | 45.00 |
| 6 | Providing distribution pipeline in Sing Nagar and Payakapuram areas. | 75.00 |
| 7 | Supply,delivery and errection of VT pump sets in the existing 16MGD raw water intake well at HWW for raw water pumping to 46 MLD WTP Gangireddula Dibba, Gunadala. | 187.50 |
| 8 | Providing 1000mm dia DI pumping main from flyover pulled no.37 to 16MGD raw water intake well in Head Water Works. | 145.60 |
| 9 | Construction of 1500 KL capacity ELSR 15m staging in Nagarjuna Nagar 2nd Division. | 400.00 |
| 10 | Construction of 1000KL ELSR at Gadde Venkata ramaiah Nagar in 53rd Division. | 290.00 |

కానీ, పైన తెలియపరచిన వరుస సంఖ్య 8వ పనిని ప్రభుత్వము వారు మంజూరు చేసిన కనకదుర్గా ఫ్లై ఓవర్ గ్రాంటుతోనే పూర్తి చేయుట జరిగినది. కావున, సదరు రూ.145.60 లక్షలు వినియోగించబడకుండా ఉన్నవి.

కావున, ప్రస్తుత అవసరాలను దృష్టియందుంచుకొని సదరు ప్రతిపాదిత పనికి బదులుగా ఈ క్రింది పనులు చేపట్టుటకు ప్రతిపాదించడమైనది.

| వ. నెం. | ప్రతిపాదిత పని పేరు | అంచనా విలువ ( రూ.లక్షలలో) |
|---|---|---|
| 1 | 18వ డివిజన్‌లోని ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియం రిజర్వాయర్ నందు గల బూస్టరు పంపింగ్ స్టేషన్‌కు 50 HP స్టాండ్ బై మోటారు, పంపు సెట్టు మరియు ఇతర పరికరములతో కలిపి సప్లయ్‌చేసి అమర్చుట. | 20.00 |
| 2 | 12వ డివిజన్‌లోని శివాలయం రోడ్డు, ఠాగూర్ రోడ్డు, దర్శిపేట రావిచెట్టు రోడ్డు నుండి కృష్ణవేణి రోడ్డు వరకూ ప్రస్తుతమున్న పాడైపోయిన సీవర్ లైన్లు తొలగించి వాటిస్థానే 200 mm & 300 mm డయా సీవర్ లైన్లు వేయుట. | 50.00 |
| 3 | 2వ డివిజన్‌లోని కనకదుర్గా నగర్, కరెన్సీనగర్, రామచంద్రా నగర్ మరియు ఇతర అడ్డ రోడ్లకు 450mm డయా ఆర్.సి.సి. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ట్రంక్ మెయిన్ మరియు 200mm డయా SWG సీవర్ లైన్లు వేయుట. | 75.60 |
| | **మొత్తము** | **145.60** |

కావున, ఫ్లై ఓవర్ 37వ పిల్లరు వద్ద 14వ ఆర్థిక సంఘం 2015-16 గ్రాంటుతో ADP నందు ప్రతిపాదించిన 1000 mm డయా పంపింగ్ మెయిన్ పనికి మంజూరైన మొత్తము రూ.145.60 లక్షలతో ఆ పనికి బదులుగా పైన ప్రతిపాదించిన 3 పనులు ప్రభుత్వ అనుమతికి లోబడి చేపట్టుటకుగాను, అనుమతి కొరకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.
(Rc.EE-3/106066/2017)

102/556- రాష్ట్ర ప్రభుత్వం 14వ ఆర్థిక సంఘం నిధులు 2016-2017వ సంవత్సరమునకుగాను విజయవాడ నగరపాలక సంస్థకు Circular No.6018/14th FC/C&DMA/2015-B3, తేది: 22-03-2016 ద్వారా 2016-17 సంవత్సరమునకు మొత్తము రూ.3381.92 లక్షలు కేటాయించుట జరిగినది. వాటి నుంచి IEC Activities (1%) రూ.33.82 లక్షలు, Capacity Building (1%) రూ.33.82 లక్షలు, SLB రూ.0.15 లక్షలు, DEABAS రూ.3.51 లక్షలు మరియు మిగిలిన మొత్తము వార్షిక అభివృద్ధి ప్రణాళిక (ADP) కొరకు రూ.3310.63 లక్షలు కేటాయించుట జరిగినది.

పైన తెలిపిన సర్క్యులర్ నందలి నిబంధనలను అనుసరించి, నగరములోని మూడు నియోజక వర్గముల పరిధిలోని నీటి సరఫరా మరియు మురుగు నీటి పారుదలకు సంబంధించిన ఈ క్రింది తెలిపిన పనులను ప్రాధాన్యతా క్రమములో గుర్తించి ఆమోదము కొరకు వుంచడమైనది.

| Sl. No. | Name of the work | Est. Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing UGD Line in leftover areas and gaps in Circle-I area | 500.00 |
| 2 | Improvements to existing 16 MGD clear water sump. | 200.00 |
| 3 | Construction of 1500KL ELSR at Housing board colony in 28th Division | 400.00 |
| 4 | Providing Sewage network in un served areas like Doctors Colony, Sundaraiah Nagar, etc. | 120.00 |
| 5 | Construction of Sump cum Pump house with motor and pumping main from Old STP Singh Nagar to 40MLD STP Singh Nagar | 80.00 |
| 6 | Construction of 5MGD Filtration Plant in Head Water Works for Circle-II area | 700.00 |
| 7 | Construction of Intake Well in Head Water Works for 5MGD Filtration Plant | 120.00 |
| 8 | Providing electro-mechanical arrangements in 5MGD Filtration Plant | 40.63 |
| 9 | Providing Piping Arrangements in 5MGD Filtration Plant | 45.00 |
| 10 | Construction of 1500KL capacity ELSR including inter connections to serve Patamata Lanka area Kobbarithota. | 400.00 |
| 11 | Construction of 200KL capacity GLSR including pumping main & interconnections at Nimmathota center hill area (Opposite Metro Whole sale mart) in 19th Division. | 135.00 |
| 12 | Providing R.C.C Np3 UGD Trunk main from Kanaka Durga Nagar main road to Kamineni Nagar DP Station and Branches, laterals for cross roads | 150.00 |
| 13 | Replacement of damaged existing 600mm dia UGD DI pumping main from Police Colony to Ramalingeswara Nagar STP in 14th division. | 420.00 |
| | **Total** | **3310.63** |

తదుపరి డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి ఆదేశముల ననుసరించి పైన తెలిపిన పనులలో 13వ నెంబర్ పనిని ఈ క్రింది టేబుల్‌లో తెలిపిన విధముగా మార్పు చేయడమైనది.

| Original Proposal | Revised Proposal |
|---|---|
| Replacement of damaged existing 600mm dia UGD DI pumping main from Police Colony to Ramalingeswara Nagar STP in 14th division. Rs.420.00 Lakhs | Construction of 1000Kl ELSR at Gurunanak road area including remodelling of distribution network in 8th division. Rs.420.00 Lakhs |

పైన తెలిపిన విధముగా ముందుగా ప్రతిపాదించిన 13వ నెంబర్ పనిని 13వ ఆర్థిక సంఘమునకు సంబంధించిన మిగిలిన నిధులతో చేపట్టుటకు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు ఆమోదించియున్నారు.

<u>సవరించిన ప్రతిపాదనలు</u> :

| Sl. No. | Name of the work | Est. Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing UGD Line in leftover areas and gaps in Circle-I area | 500.00 |
| 2 | Improvements to existing 16 MGD clear water sump. | 200.00 |
| 3 | Construction of 1500KL ELSR at Housing board colony in 28th Division | 400.00 |
| 4 | Providing Sewage network in un served areas like Doctors Colony, Sundaraiah Nagar, etc. | 120.00 |
| 5 | Construction of Sump cum Pump house with motor and pumping main from Old STP Singh Nagar to 40MLD STP Singh Nagar | 80.00 |
| 6 | Construction of 5MGD Filtration Plant in Head Water Works for Circle-II area | 700.00 |
| 7 | Construction of Intake Well in Head Water Works for 5MGD Filtration Plant | 120.00 |
| 8 | Providing electro-mechanical arrangements in 5MGD Filtration Plant | 40.63 |
| 9 | Providing Piping Arrangements in 5MGD Filtration Plant | 45.00 |
| 10 | Construction of 1500KL capacity ELSR including inter connections to serve Patamata Lanka area Kobbarithota. | 400.00 |
| 11 | Construction of 200KL capacity GLSR including pumping main & interconnections at Nimmathota center hill area (Opposite Metro Whole sale mart) in 19th Division. | 135.00 |
| 12 | Providing R.C.C Np3 UGD Trunk main from Kanaka Durga Nagar main road to Kamineni Nagar DP Station and Branches, laterals for cross roads | 150.00 |
| 13 | Construction of 1000Kl ELSR at Gurunanak road area including remodelling of distribution network in 8th division. | 420.00 |
| | **Total** | **3310.63** |

కావున, 2016-17 సంవత్సరమునకు 14వ ఆర్థిక సంఘము ద్వారా కేటాయించబడిన నిధులతో పైన తెలిపిన పనులకు రూ.3310.63 లక్షలకు సవరించిన వార్షిక అభివృద్ధి ప్రణాళిక (Revised ADP) ఆమోదము కొరకు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ గారిని కోరుతూ మేయర్ గారి అనుమతితో ఆఫీసు వారు తీసుకొన్న ముందస్తు చర్యలకు ర్యాటిఫికేషన్ కొరకు ఉంచిన ఆఫీసు వారి సూచన చదవటమైనది.
(Rc.CDB-141490/2015)

103/557- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని కృష్ణలంక సర్వీసు రోడ్డును ఇటీవల జాతీయ రహదారుల సంస్థ వారు చేపట్టిన రిటైనింగ్ వాల్ నిర్మాణము కారణంగాను మరియు అదే రోడ్డులో 300mm డయా మంచినీటి సరఫరా పంపింగ్ మెయిన్‌ను వేయుటకుగాను త్రవ్వుట వలన సదరు సర్వీసు రోడ్డు (స్వర్గపురి రోడ్డు నుండి రాధాకృష్ణ రోడ్డు వరకు) పూర్తిగా పాడైపోయినది. ఫలితంగా ఆ ప్రాంత ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయము కలుగుచున్నందున సదరు రోడ్డును బి.టి. రోడ్డుగా అభివృద్ధి చేయుటకు నిర్ణయించి రూ.3.75 కోట్లతో అంచనాలు తయారుచేసి పరిపాలనా ఆమోదము కొరకు ప్రభుత్వము వారికి పంపడమైనది.

అందుపై ప్రభుత్వము వారి ఉత్తర్వులు ఆర్.ఓ.సి. నెం.1488/2016/M1, తేది: 13-02-2017 ద్వారా సదరు పనికి పరిపాలనా ఆమోదము తెల్పుచూ సదరు పనిని చేపట్టుటకు కావలసిన మొత్తము రూ.3.75 కోట్లు పుష్కరాల పనులు చేపట్టుటకు ప్రభుత్వము వారు GO.Ms.No.192, MA, dt.28-07-2016 ద్వారా విడుదల చేసిన రూ.39.00 కోట్ల నుండి వినియోగించుకొనవలసినదిగా ఆమోదము తెలిపినారు.

కావున, ప్రభుత్వము వారి పై ఉత్తర్వులు ననుసరించి సదరు సర్వీసు రోడ్డు (స్వర్గపురి రోడ్ నుండి రాధాకృష్ణ రోడ్ వరకు) ను బి.టి. రోడ్డుగా అభివృద్ధి చేయుటకు మరియు అందుకు అగు ఖర్చు మొత్తము రూ.3.75 కోట్లను, పుష్కర పనులు చేపట్టుటకు ప్రభుత్వము వారు GO.Ms.No.192 MA, dt.28-07-2016 నందు విడుదల చేసిన రూ.39.00 కోట్ల నుండి వినియోగించుకొనుటకుగాను, సదరు విషయమును కౌన్సిల్ వారికి తెలియజేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.
(Rc.EE.3-101499/2017)

104/558- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి ఆర్డినెన్స్ నెం.7/81 ద్వారా విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చట్టము యొక్క సెక్షన్ 622 (2) ననుసరించి సెక్షన్ 516, 521 (i) e(ii), 522, 539, 623, 624లలో పేర్కొనబడిన అన్ని రకముల వ్యాపారములు చేయు వారి నుండి డి & ఓ ట్రేడ్ లైసెన్స్ ఫీజును వసూలు చేయుటకు అధికారమున్నది.

విజయవాడ నగరమును రాజధానిగా పరిగణనలోనికి తీసుకున్నప్పటి నుండి జనాభా, వ్యాపారములు పెరిగినందున, చెత్త నిర్వహణ వ్యయము అదనముగా పెరిగినందున, ఆపరేషన్ మరియు మెయింటెనెన్స్‌కు సరిపడు ధనము నగరపాలక సంస్థపై అధిక భారము పడకుండా సమకూర్చుకోవలసిన ఆవశ్యకత వున్నది.

ట్రేడ్ లైసెన్స్ రుసుమును 2008వ సంవత్సరములో ప్రతి 3 సంవత్సరములకు 33 1/3% పెంపుదల చేయమని కోరుచూ కౌన్సిల్ ముందు ప్రతిపాదించగా, తీర్మానము నెం.8, తేది: 04-04-2008 ప్రకారము ట్రేడ్ లైసెన్స్ ఫీజును వున్న రేట్లపై 10% మాత్రమే పెంపుదల చేయవలసినదిగా తీర్మానించియున్నారు.

ఆ తదుపరి ది.01-04-2010 మరియు 01-04-2013వ సంవత్సరములలో ప్రతి 3 సంవత్సరములకు 33 1/3% పెంపుదల చేయకుండా పాత రేట్లతో 2016 వరకు వసూలు చేయబడినది.

విజయవాడ నగరపాలక సంస్థ వ్యయము పెరిగినందున మరియు నగరపాలక సంస్థచే అందచేయబడుచున్న అదనపు సర్వీసుల వలన డి & ఓ ట్రేడ్ లైసెన్స్ ఫీజు రుసుమును 2017వ సంవత్సరములో (2010-13; 2013-16; 2016-19) ప్రతి 3 సంవత్సరములకు 33 1/3% చొప్పున 100% ప్రస్తుతము వున్న రేట్లపై పెంపుదల చేయవలసిన ఆవశ్యకత వున్నది.

ప్రస్తుతము వసూలు చేయబడుచున్న 36,934 డి & ఓ ట్రేడ్ లైసెన్స్ ఫీజు రూ.4.32 కోట్లు

A. 33 1/3% చొప్పున డి & ఓ ట్రేడ్ లైసెన్స్ ఫీజు పెంచిన యెడల రూ.5.75 కోట్లు.
B. 100% చొప్పున డి & ఓ ట్రేడ్ లైసెన్స్ ఫీజు పెంచిన యెడల రూ.8.60 కోట్లు.
C. ఈ దిగువ పేర్కొన్న పట్టికలో చూపబడిన వ్యాపారములకు అదనముగా ఫీజులు వేయబడునని ఆఫీసు సూచన చదవడమైనది.

| వరుస సంఖ్య | కోడ్ నెం. | ట్రేడ్ వివరణ | రిమార్కులు |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 |
| 1 | 167 | ఐరన్ షీట్స్, సిమెంట్ మరియు ఇనుప సామగ్రి హోల్‌సేల్ షాప్ | ఫీజు నిర్ధారణ, నెలసరి అద్దెపై |
| 2 | 198 | గోడౌన్స్ - 162 చ.మీ. విస్తీర్ణం పైబడి ఉంటే | ప్రతి అదనపు 50 మీ. ఛార్జెస్ రూ.100/-. |
| 3 | 360 | ఎ.సి. షాప్స్ | ఫీజు నిర్ధారణ, నెలసరి అద్దెపై |

| 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|
| 4 | 560 | హాస్పిటల్స్ 50 పడకలు<br>50 పడకలుకన్నా ఎక్కువ | రూ.10,000/-<br>రూ.20,000/- |
| 5 | 563 | ఎ.సి. ఎలక్ట్రికల్ షాప్స్ | ఫీజు నిర్ధారణ, నెలసరి అద్దెపై |
| 6 | 565 | ఎ.సి. ఫుట్ వేర్ | ఫీజు నిర్ధారణ, నెలసరి అద్దెపై |
| 7 | 590 | ఎ.సి. ఆప్టికల్ షాప్స్ | అదనపు ఫీజు రూ.2,000/- |
| 8 | 597 | ఎ.సి. ఫ్యాన్సీ షాప్స్ | అదనపు ఫీజు రూ.2,000/- |
| 9 | 672 | ఎ.సి. కిరాణా షాప్స్ | అదనపు ఫీజు రూ.2,000/- |
| 10 | 737 | విద్యా సంస్థలు -<br>1000 మంది విద్యార్థుల వరకు<br>1000 మంది పైబడిన విద్యార్థుల వరకు | <br>రూ.1,000/-<br>రూ.2,000/- |
| 11 | 740 | ఎ.సి. క్లినికల్ ల్యాబ్స్ | అదనపు ఫీజు రూ.5,000/- |
| 12 | 752 | ఎ.సి. ఫర్నిచర్ | ఫీజు నిర్ధారణ, నెలసరి అద్దెపై |
| 13 | 790 | అంతర్జాతీయ కొరియర్ సేవలు<br>జాతీయ కొరియర్ సేవలు | రూ.5,000/-<br>రూ.1,000/- |
| 14 | 791 | ఎ.సి. బ్యూటీ పార్లర్ | ఫీజు నిర్ధారణ, నెలసరి అద్దెపై |
| 15 | 809 | ఎ.సి. ఫుడ్ ప్రొడక్ట్స్ షాప్స్ | ఫీజు నిర్ధారణ, నెలసరి అద్దెపై |
| 16 | 810 | హోం నీడ్స్ ఎ.సి. షాప్స్ రిటైల్ | ఫీజు నిర్ధారణ, నెలసరి అద్దెపై |
| 17 | 811 | హోం నీడ్స్ ఎ.సి. షాప్స్ హోల్‌సేల్ | ఫీజు నిర్ధారణ, నెలసరి అద్దెపై |
| 18 | 913 | సూపర్ బజార్ / మార్కెట్లు | ఫీజు నిర్ధారణ, నెలసరి అద్దెపై |
| 19 | 1057 | మార్బుల్ షాప్స్<br>160 చ.మీ. పైబడి | ప్రతి అదనపు 50 చ.మీ.లకు<br>రూ.100/-లు<br>ఛార్జి చేయబడుతుంది. |

D. కొత్తగా లైసెన్స్‌లు తీసుకొనే A.C. బార్ మరియు రెస్టారెంట్‌లకు అదనముగా రిజిస్ట్రేషన్ రుసుము రూ.15,000/-లు మరియు ప్రస్తుతము వున్న A.C. బార్ మరియు రెస్టారెంట్‌ల రెన్యూవల్ ఫీజుగా రూ.10,000/-లు చొప్పున వసూలు చేయుటకు.

కావున, ప్రస్తుతము వసూలు చేయబడుచున్న డి & ఓ ట్రేడ్ లైసెన్స్ ఫీజుపై అనగా (B) 100% పెంపుదల చేయవలసినదిగాను మరియు C, D లో పేర్కొన్న అదనపు పెంపుదలపై ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(ఆర్.సి.ఎఫ్.9-159210/2016)

105/559- విజయవాడ నగరపాలక సంస్థ అజిత్‌సింగ్‌నగర్ నందు చెత్త నుండి ఎరువు మరియు విద్యుత్‌ను తయారుచేయు ఎక్సెల్ మరియు శ్రీరామ్ ఎనర్జీ కర్మాగారములు పనిచేయకపోవడం వలన సదరు ప్రాంతం నందు వ్యర్థములు పెద్ద పెద్ద గుట్టలుగా ఏర్పడి వున్నవి మరియు విజయవాడ నగరపాలక సంస్థ నందు రోజువారీ ఉత్పత్తియగు 550 టన్నుల వ్యర్థములు నిల్వ ఉంచుటకు అవసరమగు డంపింగ్ యార్డు లేనందున రోజువారీ ఉత్పత్తిలో కొంత భాగం ఈ ప్రాంతంలో నిల్వ ఉంచుట వలన షుమారు 2.50 లక్షల టన్నుల వ్యర్థములు గుట్టలుగా ఏర్పడి వున్నవి.

ఈ మధ్య కాలములో తరచుగా ఈ ఎండిన వ్యర్ధముల నందు మిథేన్ గ్యాస్ తయారు అగుట వలన క్రమముగా ఇక్కడ మంటలు చెలరేగి పొగ ఏర్పడి ఈ ప్రాంతమంతా పొగ వ్యాపించి ప్రజలు తీవ్ర అసౌకర్యము, అనారోగ్యమునకు గురి అగుచున్నారని, కావున ప్రజా ప్రతినిధులు మరియు ఈ ప్రాంత ప్రజలు అనేక పర్యాయములు ధర్నాలు చేయుచూ ఈ సమస్యను అధిగమించుటకు శాశ్వత పరిష్కారము చేయవలసినదిగా విజ్ఞప్తి చేయుట జరుగుచున్నది.

ఈ సమస్య శాశ్వత పరిష్కారములో భాగంగా ఎక్సెల్ ప్లాంటు నందు నిల్వ వున్న మొత్తము వ్యర్ధములను 25 కి.మీ. ల లోపు దూరములో నిరుపయోగముగా వున్న క్వారీ పిట్‌ను గుర్తించి లీజు పద్దతిలో క్వారీ పిట్‌ను తీసుకొని అవసరమగు యంత్రములను ఉపయోగించి వ్యర్ధములను క్వారీ పిట్‌కు తరలించి శాస్త్రీయ పద్దతిలో పూర్తిచేయుటకు ప్రాధమిక అంచనా ప్రస్తుత సంవత్సరపు SSR ప్రకారము షుమారు రూ.14.00 కోట్లు ఖర్చు అగును.

ఈ విధముగా చేయుట వలన ప్రస్తుతము వ్యర్ధములతో నిండి ఉన్న స్థల విస్తీర్ణము సుమారు 30 ఎకరములు విలువైన ఖాళీ స్థలమును నగరపాలక సంస్థ వినియోగించుటకు అందుబాటులోకి వచ్చును. తదుపరి సదరు స్థలములో రైతు బజారు ఏర్పాటు కొరకు సుమారు 3 ఎకరములు, మెట్రో రైలు వారికి సుమారు 4 ఎకరములు అద్దె ప్రాతిపదికపై మరియు APTIDCO వారికి (హౌసింగ్ కొరకు) సుమారు 10 ఎకరములు కావలసినదిగా కోరుచున్నారు. కావున, సదరు 30 ఎకరములలో వ్యర్ధములు తొలగించిన పిదప ఈ స్థలమును విజయవాడ నగరపాలక సంస్థ అవసరములకు మరియు ఇతర శాఖల వారికి అద్దె ప్రాతిపదికపై వినియోగించుటకు మరియు చుట్టు ప్రక్కల గల నివాసితులకు దీర్ఘ కాలముగా వున్న అసౌకర్యములు, అనారోగ్యముల బారి నుండి విముక్తి కలుగును.

కావున, ఎక్సెల్ ప్లాంటు నందు నిల్వవున్న వ్యర్ధములను వేరొక ప్రాంతమునకు తరలించుటకు అగు ఖర్చు రూ.14.00 కోట్లకుగాను విజయవాడ నగరపాలక సంస్థ ఇంతకు ముందు రెవిన్యూ శాఖ వారికి 12వ ఆర్థిక సంఘం నిధుల నుండి స్థల సేకరణ నిమిత్తం జమ చేసిన రూ.9.00 కోట్లను తిరిగి విజయవాడ నగరపాలక సంస్థ వెనుకకు తీసుకొనుటకు మరియు ఆ సొమ్మును పైన చెప్పబడిన ప్రాజెక్టు నిమిత్తము ఖర్చు చేయుటకు మరియు మిగిలిన రూ.5.00 కోట్లను నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి గాని లేదా యితర గ్రాంట్ల నుండి గాని ఖర్చుచేసి సదరు మొత్తము పనిని పూర్తి చేయుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ముందుంచడమైనది.

(ఆర్.సి.వి1-132145/15)

106/560- యం.పి.యు.పి.యస్.పి. స్కూల్, నైనవరం, విజయవాడ రూరల్ మండలం నందు సెకండరీ గ్రేడ్ టీచరుగా పనిచేయుచున్న శ్రీ యం. వెంకటేశ్వరరావు గారు వారి నాన్నగారైన శ్రీ మారుతి సాంబశివశర్మ, హృదయ సంబంధిత వ్యాధితో బాధపడుచున్నారు. వారి ఆరోగ్య రీత్యా ఆయన తప్పనిసరిగా విజయవాడలో ఉండవలసి ఉన్నందున విజయవాడ నగరపాలక సంస్థ నందు ఏదైనా పాఠశాల యందు బదిలీ కోరుచున్నారు. కావున శ్రీ యం.వెంకటేశ్వరరావు, యస్.జి.టి గా ఆయన సర్వీసు విజయవాడ నగరపాలక సంస్థకు బదిలీ అగుటకు సంబంధించి No Objection Certificate కోరియున్నారు. కావున సదరు విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికెట్టు జారీచేయు విషయముపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.K2-145715/16)

107/561- యం.పి.పి. స్కూల్, ఎ.సింగన్నగూడెం, ఆగిరిపల్లి మండలం, కృష్ణా జిల్లా నందు సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పనిచేయుచున్న శ్రీమతి సి.హెచ్. సువర్ణ లక్ష్మి కుమారి వారి భర్తగారైన శ్రీ ఎ.వి.వి. చలపతిరావు, విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో శ్రీ శ్రీనివాస బాల విద్యాలయం, ఎయిడెడ్ పాఠశాల నందు సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పని చేయుచున్నారు. వారు ఇద్దరూ వేర్వేరు మండలాలలో దూరంగా పనిచేయుచున్నందున హృదయ సంబంధిత వ్యాధితో, ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుచున్న వారి తండ్రిగారికి మరియు అత్తామామలకు మరియు ఇతర కుటుంబ సభ్యులకు తగు విధమైన సహకారము, సేవలు చేయు నిమిత్తము విజయవాడ నగరపాలక సంస్థ నందు ఏదైనా పాఠశాల యందు బదిలీ కోరుచున్నారు. కావున శ్రీమతి సి.హెచ్.సువర్ణ లక్ష్మి కుమారి, సెకండరీ గ్రేడ్ టీచర్‌గా ఆమె సర్వీసు విజయవాడ నగరపాలక సంస్థకు బదిలీ అగుటకు సంబంధించి No Objection Certificate కోరియున్నారు. కావున, సదరు విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికెట్ జారీచేయు విషయముపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.K2-140946/16)

108/562- యం.పి.యు.పి.యస్.పి. స్కూల్, నైనవరం, విజయవాడ రూరల్ మండలం నందు సెకండరీ గ్రేడ్ టీచరుగా పనిచేయుచున్న శ్రీమతి ఆర్.అరుణ కుమారి వారి భర్తగారైన శ్రీ యం.శ్రీనివాస్, ట్రావెల్ టికెట్ ఇన్‌స్పెక్టర్ గా సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ నందు పనిచేయుచున్నారు. ఆమె పిల్లల అవసరాల రీత్యా మరియు భర్త ఆరోగ్య రీత్యా వారిపై ఆమెకు బాధ్యత ఉన్నందున విజయవాడ నగరపాలక సంస్థ నందు ఏదైనా పాఠశాల యందు బదిలీ కోరుచున్నారు. కావున శ్రీమతి ఆర్.అరుణ కుమారి, యస్.జి.టి గా ఆమె సర్వీసు విజయవాడ నగరపాలక సంస్థకు బదిలీ అగుటకు సంబంధించి No Objection Certificate కోరియున్నారు. కావున సదరు విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికెట్ జారీచేయు విషయముపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.K2-147701/16)

109/563- యం.పి.యు.పి. స్కూల్, పినపాక, జి.కొండూరు మండలం నందు యల్.పి.(హిందీ) గా పనిచేయుచున్న శ్రీమతి వి.లక్ష్మి జయంతి వారి భర్తగారైన శ్రీ కె.కోటేశ్వరరావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నున్న, విజయవాడ రూరల్ మండలం, కృష్ణా జిల్లా నందు యస్.ఏ.(యం.) గా పనిచేయుచున్నారు. వారు ఇద్దరూ వేర్వేరు మండలాలలో దూరంగా పనిచేయుచున్నందున వారి కుమారుడి బాగోగులు మరియు హృదయ సంబంధిత వ్యాధితో బాధపడుచున్న వారి అత్త గారి అనారోగ్య సమస్యల దృష్ట్యా వారిపై ఆమెకు బాధ్యత ఉన్నందున విజయవాడ నగరపాలక సంస్థ నందు ఏదైనా పాఠశాల యందు బదిలీ కోరుచున్నారు. కావున శ్రీమతి వి.లక్ష్మి జయంతి, యల్.పి.(హిందీ) గా ఆమె సర్వీసు విజయవాడ నగరపాలక సంస్థకు బదిలీ అగుటకు సంబంధించి No Objection Certificate కోరియున్నారు. కావున సదరు విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికెట్ జారీచేయు విషయముపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.K2-157876/16)

110/564- యం.పి.యు.పి. స్కూల్, గుడివాడ మండలం, వలవర్తిపాడు గ్రామం, కృష్ణా జిల్లా నందు యస్.జి.టి.గా పనిచేయుచున్న శ్రీమతి పి. జ్యోతి మరియు రాజీవ్ గాంధీ నగరపాలక సంస్థ ఎలిమెంటరీ స్కూల్, రాజీవ్ నగర్, విజయవాడ నందు యస్.జి.టి. గా పనిచేయుచున్న

శ్రీమతి కె.సునీత వీరిద్దరూ మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్ అండర్ స్పౌస్ కేస్ కొరకు దరఖాస్తు చేసుకోనియున్నారు. స్పౌస్ కేస్పై బదిలీ అగుటకు సంబంధించి No Objection Certificate కోరియున్నారు. కావున సదరు విషయమై అర్జీదారులకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికెట్ జారీచేయు విషయముపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.K2-157346/16)

111/565- యం.పి.యు.పి.యస్. స్కూల్, కడవకొల్లు, ఉయ్యూరు మండలం, కృష్ణా జిల్లా నందు సెకండరీ గ్రేడ్ టీచరుగా పనిచేయుచున్న శ్రీమతి బి.సువర్చల వారి భర్త గారైన శ్రీ బి.రాజేష్, యస్.జి.టి, జి.యస్.ఆర్.యం.సి. ఎలిమెంటరీ స్కూల్, విజయవాడ నందు 2010 నుండి పనిచేయుచున్నారు. ఇరువురూ వేరు వేరు చోట్ల పనిచేయుచున్నందువలన వారియొక్క పిల్లల యొక్క బాధ్యత ఉన్నందువలన శ్రీమతి బి.సువర్చల, యస్.జి.టి. గా తన సర్వీసు విజయవాడ నగరపాలక సంస్థకు బదిలీ అగుటకు సంబంధించి No Objection Certificate కోరియున్నారు. కావున సదరు విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికెట్ జారీచేయు విషయముపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.K2-100565/17)

112/566- యం.పి.యు.పి. స్కూల్, కె.యన్. కానూరు (ఉర్దూ) పెనమలూరు మండలం, కృష్ణా జిల్లా నందు సెకండరీ గ్రేడ్ టీచరుగా పనిచేయుచున్న శ్రీమతి యం.డి. షమీమ్ వారి భర్తగారైన యస్.కె.జాన్‌బాబు, యస్.ఎ.పి.యస్.గా జడ్.పి.హెచ్. స్కూల్ నున్న, విజయవాడ రూరల్ మండలం నందు 2012 నుండి పనిచేయుచున్నారు మరియు వారియొక్క తల్లిదండ్రుల అనారోగ్య కారణము వలన భాదపడుచున్నారు. కావున వార్పై ఆమెకు బాధ్యత ఉన్నందువలన శ్రీమతి యం.డి.షమీమ్, యస్.జి.టి. గా ఆమె సర్వీసు విజయవాడ నగరపాలక సంస్థకు బదిలీ అగుటకు సంబంధించి No Objection Certificate కోరియున్నారు. కావున, సదరు విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికెట్ జారీచేయు విషయముపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.K2-100699/17)

113/567- అన్నపూర్ణాదేవి మున్సిపల్ కార్పోరేషన్ ప్రైమరీ స్కూల్, ఏలూరు నందు సెకండరీ గ్రేడ్ టీచరుగా పనిచేయుచున్న శ్రీమతి యు.సాత్వికదేవి వారి భర్తగారైన వి.వి.ఎల్. సీతారామ్ గారికి హృదయమునకు సంబంధించిన వ్యాధి వచ్చియున్నది. కావున ఆమె తరచూ వారి భర్త గారి వైద్య నిమిత్తము డాక్టర్ల పర్యవేక్షణలో ఉండవలసియున్నది. ఆమె సర్వీసు విజయవాడ నగరపాలక సంస్థకు బదిలీ అగుటకు సంబంధించి No Objection Certificate కోరియున్నారు. కావున సదరు విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికెట్ జారీచేయు విషయముపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.K2-145970/16)

114/568- యం.పి.పి. స్కూల్, హృదయ నగర్, నున్న, విజయవాడ రూరల్ మండలం, కృష్ణా జిల్లా నందు సెకండరీ గ్రేడ్ టీచరుగా పనిచేయుచున్న శ్రీ జె.శ్రీనివాస్ రావు, వారి భార్య గారైన శ్రీమతి డి.విజయలక్ష్మి, యస్.ఎ. (ఇంగ్లీషు) యస్.యం.ఎ.కె.యం.సి.హెచ్. స్కూల్, విజయవాడ నందు 2009 నుండి పనిచేయుచున్నారు. వారియొక్క పిల్లలు మరియు చెల్లెలి

యొక్క అనారోగ్య కారణము వలన బాధపడుచున్నారు. కావున వారిపై తనకు బాధ్యత ఉన్నందువలన శ్రీ జె.శ్రీనివాస్ రావు, యస్.జి.టి గా తన సర్వీసు విజయవాడ నగరపాలక సంస్థకు బదిలీ అగుటకు సంబంధించి No Objection Certificate కోరియున్నారు. కావున సదరు విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికెట్ జారీచేయు విషయముపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.K2-104030/17)

115/569- విజయవాడ నగరపాలక సంస్థ, **డివిజన్ నెం.40 లో గల లాల్ బహదూర్ శాస్త్రి యం.సి. హోల్‌సేల్ క్లాత్ మార్కెట్ (వస్త్రలత)** నందలి ది క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్, వస్త్రలత వారు వస్త్రలత కాంప్లెక్సు నిర్మాణములో భాగముగా రూ.12.50 లక్షలు మునిసిపాలిటీ వారికి యిచ్చి సహకరించియున్నారని మరియు ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Rt.No.1295 Housing, MA & UD Dept., dt.10-10-1980 ప్రకారము 15% వరకు మాత్రమే అద్దె పెంచమని యిచ్చినప్పటికీ మరియు G.O.Ms.No.941 MA & UD Dept., dt.22-11-1987 ప్రకారము 1984 నుండి 1987 కాలమునకు 33 1/3% వరకు అద్దె పెంచవలసినదిగా ఉత్తర్వులు యిచ్చినప్పటికీ, 1975వ సంవత్సరములో 416% మరియు 1984 సంవత్సరములో 100% పెంచి, అధిక అద్దెలు కట్టియున్నారని, సదరు విషయమై గత కమీషనరు గారు పరిశీలించి 15% అద్దె నిర్ణయించవలసినదిగా ప్రభుత్వమునకు రిపోర్టు పంపియున్నారని, కావున 2008వ సంవత్సరము నుండి మూడు సంవత్సరములకు ఒకసారి 15% అద్దె పెంపుదల చేస్తూ, బకాయిలు ఈ నాటికి ఎంత వస్తే అంత బకాయిలు చెల్లించగలరని మరియు ఆ విధముగా ఈ సంవత్సరమునకు వచ్చిన అద్దెను కూడా ఖరారు చేయవలసినదిగాను మరియు వస్త్రలత కాంప్లెక్సు ఏర్పాటు మునిసిపాలిటీ మరియు వస్త్ర వ్యాపారస్తులు కలసి నిర్మించుకున్నది కనుక, G.O.Ms.No.120 MA & UD (J1) Dept., dt.31-03-2011 నుండి వస్త్రలత కాంప్లెక్సును మినహాయించవలసినదిగా కోరటమైనది.

వస్త్రలత షాపింగ్ కాంప్లెక్సు 1962లో క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ వారి contribution రూ.12.50 లక్షలతో షుమారు రూ.27 లక్షల వ్యయముతో నేల, మొదటి అంతస్తులతో కాంప్లెక్సు నిర్మించినట్లు తెలియుచున్నది. మరియు సదరు సొమ్ము మొత్తము అద్దెలు రూ.12.50 లక్షల రూపాయలు షాపుల నెలసరి అద్దెలలో సర్దుబాటు చేసిన తదుపరి అద్దెలు నిర్ణయించడమైనది.

ఆ తదుపరి 1967వ సంవత్సరము నుండి 5 సంవత్సరముల లీజు క్రింద నిర్ణయించి వసూలు చేసియున్నారు. G.O.Rt.No.1295 Housing, MA & UD Dept., dt.10-10-1980 న అద్దెల విషయమై ప్రభుత్వము వారు పరిశీలించి, ది.01-10-1979వ సంవత్సరము నుండి అద్దె పెంపుదల 33 1/3% నుండి 15% కు పరిమితి చేయవలసినదిగా మరియు కోర్టు కేసు ఉపసంహరించుకొనే విధముగా ఉత్తర్వులు జారీచేసియున్నారు. తదుపరి, ప్రభుత్వము వారు G.O.Ms.No.941 MA & UD Dept., dt.22-11-1987 ద్వారా 1984 నుండి 1987 వరకు గల లీజుకాలమునకు సంబంధించి 33 1/3% అద్దె పెంచి, తదుపరి అద్దె పెంచవలసిన అవసరం లేదని మరియు లీజు కాలము 1987 తర్వాత పొడిగించవలసిన అవసరం లేదని ఉత్తర్వులు జారీచేసియున్నారు.

ఆఫీసు రికార్డు పరిశీలించగా, 1987వ సంవత్సరము నుండి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము, ప్రతి మూడు సంవత్సరములకు 33 1/3% అద్దె పెంపుదల Ground Floor and First Floor 2008వ సంవత్సరము వరకు మరియు Second Floor 2011వ సంవత్సరము వరకు చేసియున్నారు. అద్దెలు పెంపుదల విషయమై మరియు

G.O.Ms.No.120 MA & UD (J1) Dept., dt.31-03-2011 ప్రకారము, 25 సంవత్సరములు దాటిన షాపులను ఖాళీ చేయించే విషయములో మినహాయింపు కొరకు వస్త్రలత కాంప్లెక్సు వారు ఈ దిగువ తెలిపిన విధముగా గౌరవ హైకోర్టులో పిటిషన్‌లు దాఖలు చేసియున్నారు.

| S. No. | W.P.No. | Prayer | Interim Orders | Final Orders | Remarks |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 1 | W.P.No. 4578/2005 (2005-2008) filed by The Cloth Merchants Association (Vastralatha) | Declaring the action of the respondent in enhancing the rent vide proceedings in Rc.AC-1/A4-1945/93, dt.23-12-2005, as illegal void and arbitrary and consequently direct the respondent to collect the rent at the existing rate as on September, 2005 for the period 2005 to 2008. | -- | The subject matter of the Writ Petition has become infructuous. Recording the same, the Writ Petition is **dismissed** as infructuous. No order as to costs. | -- |
| 2 | W.P.No. 28750/2008 (2008-2011), dt.5-9-2011 Filed by the Cloth Merchants Association, Vastralatha. | The High Court will be pleased to direct the respondent to collect the rent at the existing rate as on September, 2008 pending disposal of the Writ Petition. | -- | The Writ Petition is **disposed of** without going into the merits of the case with liberty to the petitioner to pursue with the Government with regard to the issue relating to enhancement of rent for the shops. | -- |
| 3 | W.P.No. 19216/2013 Filed by<br><br>1) the Cloth Merchants Association, Vastralatha.<br><br>2) Sri Maddi Subba Rao, Shop No.81, Vastralatha | Through the Notice in Rc.N5-55750/05, dt.03-04-2013 as illegal and arbitrary and further declare the action of the respondents in demanding enhanced rate of rents pending consideration of the representations dt.16-12-2010 and dt.23-05-2013 submitted by the petitioner before the 1st respondent as illegal and arbitrary. | "Post after two weeks,<br>In the meanwhile, the members of the petitioner – Association shall **not be dispossessed from their respective shops subject to each of them depositing 50% of the demanded amount** within two weeks from today" | -- | Counter Affidavit Filed. Case is pending. |
| 4 | W.A.No. 1138/2013 Filed by<br>1) the Cloth Merchants Association, Vastralatha.<br><br>2) Sri Maddi Subba Rao, Shop No.81, Vastralatha. | Through the Notice in Rc.N5-55750/05, dt.03-04-2013 as illegal and arbitrary and further declare the action of the respondents in demanding enhanced rate of rents pending consideration of the representations dt.16-12-2010 and dt.23-05-2013 submitted by the petitioner before the 1st respondent as illegal and arbitrary. | "Post after two weeks,<br>Meanwhile, the interim direction granted by the learned single Judge in W.P.No.19216 of 2013, dt.04-07-2013, **to deposit 50% of the demanded amount is modified to 25% of the demanded amount.** | -- | Interim orders complied. Case is still pending. |

గౌరవ హైకోర్టు వారి మధ్యంతర ఉత్తర్వులు W.A.No.1138/2013 in W.P.No.19216/2013 ప్రకారము నిర్ణయించబడిన అప్పటి డిమాండ్ రూ.9,48,71,986/- లలో 25% అనగా రూ.2,37,17,997/-లకుగాను గతములో రూ.2,14,02,899/-లు మరియు ప్రస్తుతము వివిధ బ్యాంకుల 363 పే ఆర్డర్ల ద్వారా

రూ.2,61,64,547/- లు చెల్లించినారు. సదరు పే ఆర్డర్‌లను అకౌంట్స్ సెక్షన్ వారికి రియలైజేషన్ కొరకు పంపడమైనది.

ప్రస్తుతము వస్త్రలత కాంప్లెక్సు వారు ది.30-09-2008 నాటి అద్దెలను మాత్రమే నగరపాలక సంస్థకు చెల్లించుచున్నారు. నగరపాలక సంస్థ వారు వస్త్రలత కాంప్లెక్సులోని Ground, First Floor 2008వ సంవత్సరము నుండి & Second Floor 2011వ సంవత్సరము నుండి ప్రతి మూడు సంవత్సరములకు 33 1/3% ప్రకారము లెక్కించగా ది.30-09-2016 నాటికి అద్దె బకాయిలు రూ.12,36,38,646/-లు, అపరాధ రుసుము 2.50% ప్రకారము రూ.30,90,966/-లు, సర్వీస్ టాక్సు రూ.1,85,45,797/-లు కలిపి మొత్తము రూ.14,52,75,409/-లు మరియు ప్రస్తుతము చెల్లిస్తున్న అద్దెలపై సర్వీస్ టాక్సు బకాయిలు రూ.2,53,69,203/-లు కలిపి నగరపాలక సంస్థ వారికి మొత్తముగా రూ.17,06,44,612/-లు లీజుదారులు చెల్లించవలసియున్నది.

ది క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్, వస్త్రలత వారు G.O.Rt.No.1295 Housing, MA & UD Dept., dt.10-10-1980 ప్రకారము, అద్దె ప్రతి మూడు సంవత్సరములకు ది.01-10-2008 నుండి Ground, First Floor అద్దెలు మరియు ది.01-10-2011 నుండి Second Floor షాపుల అద్దెలపై, 15% ప్రకారము లెక్కించినచో ది.30-09-2016 నాటికి అద్దె బకాయిలు రూ.5,03,79,686/-లు, అపరాధ రుసుము 2.50% ప్రకారము రూ.12,59,492/-లు, సర్వీస్ టాక్సు రూ.75,56,953/-లు కలిపి మొత్తము రూ.5,91,96,131/-లు మరియు ప్రస్తుతము చెల్లిస్తున్న అద్దెలపై సర్వీస్‌టాక్సు బకాయిలు రూ.2,53,69,203/-లు కలిపి నగరపాలక సంస్థకు మొత్తముగా రూ.8,45,65,334/-లు చెల్లించవలసియున్నది.

మరియు G.O.Ms.No.120 MA & UD (J1) Dept., dt.31-03-2011 ప్రకారము లీజు కాలము 25 సంవత్సరములు దాటిన తర్వాత లీజు పొడిగించబడదు. పైన తెలియజేసిన ప్రకారము అద్దెల పెంపుదల 33 1/3% నుండి 15% తగ్గించుటకు మరియు G.O.Ms.No.120 MA & UD (J1) Dept., dt.31-03-2011లో సూచించబడిన లీజుకాలము 25 సంవత్సరములను మినహాయింపు యిచ్చుటకు ప్రభుత్వము వారి అనుమతి పొందవలయును.

పైన తెలిపిన విధముగా వివిధ కోర్టు కేసులు పెండింగ్‌లో ఉన్నందున, వస్త్రలత కాంప్లెక్సు యందు అద్దెలు పెంచు విషయమై, 25 సంవత్సరములు దాటిన లీజు రద్దుపరచు విషయమై ఎటువంటి నిర్ణయమును 2008వ సంవత్సరము నుండి తీసుకొనియుండలేదు. W.P.No.19216/2013 దాఖల వస్త్రలత కాంప్లెక్సు లీజుదారుల యథాస్థితిని కొనసాగించుటకు ఉత్తర్వులు పెండింగ్‌లో ఉన్నవి మరియు W.A.No.1138/2013 in W.P.No.19216/2013 లో కూడా తుది ఉత్తర్వులు వెలువడవలసియున్నది.

ది క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ వారి లేఖ నందు వస్త్రలత కాంప్లెక్సు నందలి షాపుల లీజులు G.O.Ms.No.120 MA & UD (J1) Dept., dt.31-03-2011 (25 సంవత్సరముల లీజుకాలము) నుండి మినహాయించవలసినదిగాను మరియు Ground, First Floor ల నందలి షాపుల ది.01-10-2008 నుండి ది.30-09-2016 వరకు మరియు Second Floor నందలి షాపుల ది.01-10-2011 నుండి ది.30-09-2016 వరకు గల అద్దె పెంపుదల 15% గా లెక్కించి నిర్ణయించిన యెడల, వచ్చిన అద్దె బకాయిలు పూర్తిగా చెల్లించగలమని, ఆ విధముగా ది.30-09-2016 నాటికి వచ్చిన అద్దెలను ప్రస్తుత అద్దెగా నిర్ణయించవలసినదిగాను మరియు గౌరవ ఉన్నత న్యాయస్థానము నందలి దావా నెం.19216/2013 ను ఉపసంహరించుకొనగలమని వారి లేఖ నందు తెలియజేసినారు.

కావున, ది క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ వారు కోరిన విధముగా వస్త్రలత కాంప్లెక్సు నందలి షాపుల లీజు విషయమై తగు నిర్ణయము కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.N1-55750/2005)

116/570- ప్రభుత్వము వారు జి.ఓ.యం.యస్. నెం.151 ఫైనాన్స్ (హెచ్.ఆర్.ఐ - ప్లానింగ్ పాలసీ) డిపార్టుమెంట్ ది.08-08-2016 ప్రకారం డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ది.08-08-2016 నుండి నెలవారీ వేతనము రూ.9,500/-ల నుండి రూ.15,000/-లు చొప్పున చెల్లించవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ నందు మొత్తము 49 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లకుగాను ప్రస్తుతము పనిచేయుచున్న 40 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఒకరికి నెలకు రూ.9,500/-లు చొప్పున చెల్లించబడుచున్నది. వారికి నెలవారీ వేతనములు చెల్లించుటకుగాను 2017-18 సంవత్సరమునకు రూ.80,00,000/-లు బడ్జెట్ నందు కేటాయించుట జరిగినది.

కావున, సదరు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం విజయవాడ నగరపాలక సంస్థ నందు పనిచేయుచున్న డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ది.08-08-2016 నుండి నెలకు రూ.15,000/-ల చొప్పున Out-sourcing Contractor ద్వారా చెల్లించుటకుగాను, కౌన్సిల్ వారి ఆమోదము కొరకు వ్రాసిన ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.సి6-37104/2006).

117/571- ప్రభుత్వము జారీ చేసిన జి.ఓ.యం.యస్. నెం.16, ది.03-02-2017లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు మున్సిపల్ కార్పోరేషను ఉద్యోగులకు, కరువు భత్యము 15.196% నుండి 18.340% వరకు పెంచుతూ, ది.01-01-2016 నుండి ది.28-02-2017 వరకు ప్రావిడెంటు పండు ఖాతాలో జమ చేయుటకు మరియు మార్చి నెల, ది.01-03-2017 జీతము నుండి నగదు రూపములో పెంచిన కరువు భత్యమును చెల్లించుటకుగాను మరియు సదరు జి.ఓను రికార్డు చేయు నిమిత్తము కౌన్సిలు వారి ముందుంచడమైనది.
(Rc.C1-120905/2015 ENo-18700)

118/572- గవర్నమెంటు వారి జి.ఓ.యం.యస్. నెం.17, ది.03-02-2017 నందు పింఛనుదార్లకు పింఛనుపై చెల్లించు డియర్‌నెస్ రిలీఫ్‌ను ఈ దిగువ తెలిపిన విధముగా పెంపుదల చేయుచూ సదరు ఉత్తర్వులు రాష్ట్రములోని అన్ని నగరపాలక సంస్థలకు వర్తింపచేయుచూ ఉత్తర్వులను జారీచేసియున్నారు.

1. 2015 పి.ఆర్.సి.ప్రకారము పింఛనును పొందు పింఛనుదారులకు 15.196% నుండి 18.340% వరకు పెంచుతూ,
2. 2010 పి.ఆర్.సి. ప్రకారము పింఛనును పొందుచున్న వారికి 88.168% నుండి 93.304% వరకు పెంచుతూ,
3. 2005 పి.ఆర్.సి. ప్రకారము పింఛనును పొందుచున్న వారికి 211.95% నుండి 222.312% వరకు పెంచుతూ, మరియు
4. 1999 పి.ఆర్.సి. ప్రకారము పింఛనును పొందుచున్న వారికి 214.316% నుండి 223.314% వరకు పెంచుతూ ఆదేశించినారు.

సదరు డియర్‌నెస్ రిలీఫ్ పెంపుదలను ది.01-01-2016 నుండి ది.28-02-2017 వరకు అరియర్సును పింఛనుదారులకు మార్చి 2017 నెలకు సంబంధించి ఏప్రియల్ 2017 నెలలో చెల్లించు పింఛనుతోపాటు చెల్లించవలసినదిగా ఆదేశించియున్నారు.

కావున గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్. నెం.17, ది.03-02-2017 నందు సూచించినట్లు డియర్‌నెస్ రిలీఫ్‌ను విజయవాడ నగరపాలక సంస్థలోని సర్వీసు పింఛనుదార్లు మరియు కుటుంబ పింఛనుదార్లకు వర్తింపు చేయుటకుగాను అనుమతి కొరకు మరియు రికార్డు నిమిత్తము కౌన్సిలు వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.C11-135320/2015) (E.No.15237/2015)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి స్థాయీ సంఘ సభ్యులైన శ్రీమతి పైడి తులసి, శ్రీమతి దోమకొండ జ్యోతి, శ్రీ వెణుతురిమిల్లి హరనాధస్వామి, శ్రీ మహ్మద్ నజీర్ హుస్సేన్ మరియు శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి గార్లచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

119/573- విజయవాడ మధ్య నియోజకవర్గ పరిధిలో అనేక మంది దర్జీ పనివాళ్ళు కలరు. వారు టైలరింగ్ వృత్తి పనిచేసుకొనుచూ జీవనం సాగించుచున్నారు. వారిలో ఎక్కువ మంది పేద మరియు మధ్య తరగతి కుటుంబాలకు చెందినవారు. అనేక దర్జీ సంఘాల వారు జన్మభూమి కార్యక్రమం మరియు జనచైతన్య యాత్ర సందర్భముగా వారికి విజయవాడ నగరమునందు ప్రత్యేకించి వారి కమ్యూనిటీకి ఒక కమ్యూనిటీ హాల్ లేదనియు అందువలన ఒక చిన్న కార్యక్రమముగాని, మీటింగ్ గాని జరుపుకోవలెనన్న ప్రైవేటు కళ్యాణ మండపములను ఆశ్రయించి హెచ్చు మొత్తములో నగదు చెల్లించలేక ఇబ్బందులు పడుచున్నారని తెలియచేసినారు.

కావున, నిరుపేద దర్జీ పనివాళ్ళ కొరకు విజయవాడ మధ్య నియోజకవర్గ పరిధిలో వారు ఒక కమ్యూనిటీ హాలు నిర్మించుకొనుటకుగాను 200.00 Sq.Yds. స్థలమును బుడమేరు వంతెన క్రింద (రామకృష్ణాపురం) వద్ద గల నగరపాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలమునందు కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాము.

120/574- విజయవాడ నగరము నందు అనేక మంది గ్రామీణ వైద్య సాధకులు (RMP) కలరు. వారు అనేక సంవత్సరములుగా ఈ వృత్తినే నమ్ముకొని జీవనోపాధి సాగించుచున్నారు. వారు ప్రతినిత్యము పేద ప్రజల నుండి అతి తక్కువ ఫీజులు తీసుకొనుచూ వైద్య సేవలు అందించుచున్నారు. వారిలో ఎక్కువ మంది పేద మరియు మధ్య తరగతి కుటుంబాలకు చెందినవారు. విజయవాడ గ్రామీణ వైద్య సాధకుల సంఘము వారు జన్మభూమి కార్యక్రమం మరియు జనచైతన్య యాత్ర సందర్భముగా వారికి విజయవాడ నగరమునందు వారి సంఘమునకు కార్యాలయము లేదనియు అందువలన పేద ప్రజలకు ఏదైనా వైద్య శిబిరం నిర్వహణ చేయుటకుగాని, ఒక చిన్న కార్యక్రమము గాని, మీటింగ్ గాని జరుపుకోవలెనన్న ప్రైవేటు కళ్యాణ మండపములను ఆశ్రయించి హెచ్చు మొత్తములో నగదు చెల్లించలేక ఇబ్బందులు పడుచున్నారని తెలియచేసినారు.

కావున, విజయవాడ నగర గ్రామీణ వైద్య సాధకుల (RMP) సంఘం వారికి విజయవాడ మధ్య నియోజకర్గ పరిధిలో వారి సంఘం కార్యాలయం నిర్మించుకొనుటకుగాను 200.00 Sq.Yds. స్థలమును బుడమేరు వంతెన క్రింద (రామకృష్ణాపురం) వద్ద గల నగరపాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలమునందు కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాము.

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశము**

121/575- విజయవాడ నగరమును నూతన రాజధానిగా ప్రకటించినందున పట్టణమునందు ఇంటర్నేషనల్ స్థాయి క్రీడోత్సవములు జరుగు అవకాశము వున్నది. ప్రస్తుతము ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పోరేషన్ స్టేడియం నందు ఇంటర్నేషనల్ క్రికెట్ టోర్నమెంట్స్ మరియు సెలబ్రిటీ క్రికెట్ లీగు టోర్నమెంట్స్ నిర్వహించుటకు ప్రతిపాదనలు వున్నవి. ఈ టోర్నమెంట్స్ నిర్వహించుటకు ప్రస్తుతము వున్న వసతులను ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో అభివృద్ధిపరచవలసి వున్నది. అందుకుగాను ప్రస్తుతము వున్న వసతులను ఇంటర్నేషనల్ స్థాయిలో అభివృద్ధిపరచుటకు రూ.14.93 కోట్లతో సమగ్ర నివేదికను తయారు చేయటమైనది. కావున, ఈ సమగ్ర అభివృద్ధి నివేదికను ఆమోదము మరియు నిధుల విడుదల కొరకు ప్రభుత్వము వారికి సమర్పించుటకు కౌన్సిల్ వారి అనుమతి కోరుతూ వ్రాసిన ఆఫీసు సూచన చదవటమైనది.
(Rc.EE.3-101044/2017)

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

## ది.21-02-2017 మంగళవారం ఉదయం గం.10.30 ని.లకు జరిగిన విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములు

### సభ్యుల హాజరు

1. శ్రీ కోనేరు శ్రీధర్,
   మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీ గోగుల వెంకట రమణా రావు,
   డిప్యూటీ మేయరు.
3. శ్రీమతి పిన్నమనేని శివరంజని
4. శ్రీమతి అపర్ణ దేవినేని
5. శ్రీ బొప్పన భవకుమార్
6. శ్రీమతి దాసరి మల్లేశ్వరి
7. శ్రీమతి కంచర్ల నాగ వెంకట శేషారాణి
8. శ్రీమతి షేక్ సహేరా బాను
9. శ్రీమతి దోమకొండ జ్యోతి
10. శ్రీ జాస్తి సాంబశివరావు
11. శ్రీ మహమ్మద్ నజీర్ హుస్సేన్
12. శ్రీమతి కొత్త రమాదేవి
13. శ్రీ చెన్నుపాటి గాంధి
14. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
15. శ్రీ కావటి దామోదర రావు
16. శ్రీ మద్దా శివ శంకర్
17. శ్రీమతి చోడిశెట్టి సుజాత
18. శ్రీమతి పాల ఝాన్సీలక్ష్మి
19. శ్రీమతి వీరమాచినేని లలిత
20. శ్రీమతి కోసూరు శైలజ
21. శ్రీ నెలిబండ్ల బాలస్వామి
22. శ్రీ పల్లెం రవికుమార్
23. శ్రీ గొరిపర్తి వెంకట నరసింహారావు
24. శ్రీ చందన సురేష్
25. శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు
26. శ్రీ గుండారపు హరిబాబు
27. శ్రీ షేక్ హబీబుల్లా
28. శ్రీ యేదుపాటి రామయ్య
29. శ్రీమతి బట్టిపాటి సంధ్యా రాణి
30. శ్రీమతి గుర్రం కనకదుర్గ
31. శ్రీమతి నాగోతి నాగమణి
32. శ్రీమతి కొరికాని అనురాధ
33. శ్రీ వెణుతురిమిల్లి హరనాధ స్వామి
34. శ్రీమతి సుకాశి సరిత
35. శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ
36. శ్రీమతి షేక్ బీ జాన్‌బి
37. శ్రీమతి గాదె ఆదిలక్ష్మి
38. శ్రీ కొణపర్తి వెంకటేశ్వర రావు
39. శ్రీ ఉత్తమ్‌చంద్ భండారి
40. శ్రీ షేక్ ఆసిఫ్
41. శ్రీమతి పైడిమాల సుభాషిణి
42. శ్రీ ముప్పా వెంకటేశ్వర రావు
43. శ్రీ కాకు మల్లిఖార్జున యాదవ్
44. శ్రీ ఆత్కూరి రవికుమార్
45. శ్రీ పిన్నంరాజు త్రిమూర్తి రాజు
46. శ్రీ గండూరి మహేష్
47. శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల
48. శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి
49. శ్రీ బుల్లా విజయకుమార్
50. శ్రీమతి కోటిబోయిన దుర్గా భవాని
51. శ్రీమతి ఎరుబోతు శ్రావణి
52. శ్రీమతి మహ్మద్ కరీమున్నీసా
53. శ్రీమతి పిరియా జగదాంబ
54. శ్రీమతి బుగత ఉమామహేశ్వరి
55. శ్రీ నందెపు జగదీష్
56. శ్రీమతి పైడి తులసి
57. శ్రీమతి అవుతు శ్రీశైలజ

కో- ఆప్టెడ్ సభ్యులు :

1. శ్రీ మహ్మద్ ఫాతుల్లా
2. శ్రీమతి కొక్కిలిగడ్డ దేవమణి
3. శ్రీ కోలపల్లి గణేష్
4. శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి

సభకు గౌరవ మేయరు శ్రీ కోనేరు శ్రీధర్ గారు అధ్యక్షత వహించినారు.

**సంతాప తీర్మానము:**

జమ్మూకాశ్మీర్ నందు మంచు చరియలు విరిగిపడి మరణించిన వీర జవానుల అకాల మరణానికి నివాళులు అర్పిస్తూ, వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని విజయవాడ నగరపాలక సంస్థ తెలియచేస్తుంది.

***

| | |
|---|---|
| 1/455 | ధృవీకరించడమైనది. |
| 2/456 | ప్రశ్నలు - జవాబులు. |
| 3/457 | హౌసింగ్ బోర్డు వారి వద్ద నుండి NOC ని పొంది సమావేశమునందు ఉంచవలసినదిగా కోరుతూ వాయిదా వేయడమైనది. |
| 4/458 | ఆఫీసు సూచనను ఆమోదించడమైనది. |
| 5/459 | అధికారులతో కలిపి మేయరు, డిప్యూటి మేయరు, ఫ్లోరులీడరు, స్థానిక కార్పోరేటరుతో కమిటీని ఏర్పాటుచేసి తదుపరి సమావేశమునందు ఉంచవలసినదిగా కోరుతూ వాయిదా వేయడమైనది. |
| 6/460 | ఆమోదించడమైనది. |
| 7/461 | ఆమోదించడమైనది. |
| 8/462 | ఆమోదించడమైనది. |
| 9/463 | ఆమోదించడమైనది. |
| 10/464 | వాయిదా వేయడమైనది. |
| 11/465 | ఆమోదించడమైనది. |
| 12/466 | రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నందున ప్రతిపాదన అవసరము లేదు. |
| 13/467 | ఆమోదించడమైనది. |
| 14/468 | పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునకు వాయిదా వేయడమైనది. |
| 15/469 | రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు లోబడి తీర్మానించడమైనది. |
| 16/470 | రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో వున్నందున ఈ అంశమును తిరస్కరించడమైనది. |
| 17/471 | ఆమోదించడమైనది. |
| 18/472 | తగు చర్యలు చేపట్టవలసినదిగా సంబంధిత అధికారులను కోరుతూ తీర్మానించడమైనది. |
| 19/473 | ఆఫీసు రిమార్కులను కోరడమైనది. |
| 20/474 | ఆమోదించడమైనది. |
| 21/475 | ఆమోదించడమైనది. |
| 22/476 | అధికారులు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 23/477 | తగు చర్యలు చేపట్టవలసినదిగా సంబంధిత అధికారులను కోరడమైనది. |
| 24/478 | ఆఫీసు రిమార్కులను కోరడమైనది. |
| 25/479 | ఆఫీసు రిమార్కులను కోరడమైనది. |
| 26/480 | ఆఫీసు రిమార్కులను కోరడమైనది. |
| 27/481 | ఆఫీసు రిమార్కులను కోరడమైనది. |
| 28/482 | తూర్పు ఎం.ఎల్.ఏ., శ్రీ గద్దె రామ్మోహన్ గారి కృషివల్ల వచ్చిన పుష్కర గ్రాంటు నుండి పనులను చేపడుతున్నందువలన ప్రతిపాదన అవసరము లేదని తెలియపరచడమైనది. |
| 29/483 | కర్మల భవనము ఉన్నందువలన ఈ ప్రతిపాదన అవసరము లేదని తెలియచేయడమైనది. |
| 30/484 | ఆమోదించడమైనది. |
| 31/485 | ఆమోదించడమైనది. |
| 32/486 | ఆమోదించడమైనది. |
| 33/487 | టెండర్ల పరిధిలో ఉన్నందున ఈ ప్రతిపాదన అవసరము లేదని తెలియచేయడమైనది. |
| 34/488 | ఎ.డి.హెచ్. గారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |

| | |
|---|---|
| 35/489 | ఆఫీసు రిమార్కులను కోరడమైనది. |
| 36/490 | అధికారులు తగుచర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 37/491 | ప్రతిపాదన అమలులోఉన్నందున తీర్మానము అవసరము లేదు. |
| 38/492 | కమీషనరుగారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 39/493 | నేషనల్ హైవే అథారిటీ వారి పరిధిలో ఉన్నదని తెలియచేయడమైనది. |
| 40/494 నుండి 77/531 వరకు | ఆమోదించడమైనది. |

సం./- కోనేరు శ్రీధర్,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

// నకలు //

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

గౌరవ మేయరు శ్రీ కోనేరు శ్రీధర్ గారు తన వ్యక్తిగత పనుల వలన మధ్యాహ్నం నుండి సభకు హాజరు కానందున, గౌరవ డిప్యూటీ మేయరు శ్రీ గోగుల వెంకట రమణా రావు గారు సభకు అధ్యక్షత వహించినారు.

| | |
|---|---|
| 78/532 | సర్వీసు రోడ్డు నిర్మాణముతోపాటు అప్రోచ్ రోడ్డు పనులు కూడా జరుగుచున్నందున ప్రతిపాదన అవసరము లేదని తెలియచేయడమైనది. |
| 79/533 | ఆమోదించడమైనది. |
| 80/534 | ఆమోదించడమైనది. |
| 81/535 | ఆమోదించడమైనది. |
| 82/536 | ఆమోదించడమైనది. |
| 83/537 | అధికారులను తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 84/538 | ఆఫీసు రిమార్కులను కోరడమైనది. |
| 85/539 | ఆఫీసు రిమార్కులను కోరడమైనది. |
| 86/540 | ఆఫీసు రిమార్కులను కోరడమైనది. |
| 87/541 | అధికారులను తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 88/542 | ఈ అంశము అమలులో ఉన్నందున ప్రతిపాదన అవసరము లేదని తెలియచేయడమైనది. |
| 89/543 | ఆమోదించడమైనది.<br>ఈ అంశముపై శ్రీ గద్దే రామ్మోహన్, MLA (తూర్పు నియోజకవర్గము) గారి పేరు పెట్టుటకు వై.యస్.ఆర్.సి.పి., సభ్యులు వ్యతిరేకించి, ఆ ప్రాంత అభివృద్ధికి దోహదం చేసిన మాజీ మంత్రివర్యులు: కీర్తిశేషులు కె.ఎల్.రావు గారి పేరును గాని లేదా మాజీ ఎం.ఎల్.ఏ., కీర్తిశేషులు: వంగవీటి మోహన రంగా గారి పేరును గాని పెట్టవలసినదిగా సూచిస్తూ సభలో నినాదాలుచేస్తూ గొడవకు దిగినందున, వై.యస్.ఆర్.సి.పి., సభ్యులు: శ్రీ పల్లెం రవికుమార్, శ్రీ చందన సురేష్, శ్రీ కావటి దామోదరరావులను సభ నుండి సస్పెండ్ చేయుటమైనది. మిగిలిన సభ్యులు: శ్రీ మద్దా శివశంకర్, శ్రీమతి చోడిశెట్టి సుజాత, శ్రీమతి పాల ఝాన్సీలక్ష్మి, శ్రీమతి బట్టిపాటి సంధ్యారాణి, శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ, శ్రీమతి షేక్ బీజాన్‌బీ, శ్రీ బుల్లా విజయ కుమార్ మరియు శ్రీ బొప్పన భవకుమార్ గార్లు మరియు శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, సి.పి.ఐ.(యం.) ఫ్లోర్ లీడర్ గారు సభ నుండి వాకౌట్ చేసినారు. |
| 90/544 | ఆఫీసు రిమార్కులను కోరడమైనది. |
| 91/545 | కంజస్టడ్ ఏరియాలో 30 అడుగులు మరియు అంతకు ఎక్కువ వున్న రోడ్ల ప్రాంతాన్ని ఓల్డ్ డెవలప్డ్ ఏరియాగా మార్చుటకు ప్రతిపాదనలు ప్రభుత్వము వారికి పంపుటకు తీర్మానించడమైనది. |
| 92/546 | ఆమోదించడమైనది. |
| 93/547 | ఆఫీసు రిమార్కులను కోరడమైనది. |
| 94/548 | ఆఫీసు రిమార్కులను కోరడమైనది. |
| 95/549 | ఆమోదించడమైనది. |
| 96/550 | వాయిదా వేయడమైనది. |

| | |
|---|---|
| 97/551 | ఆమోదించడమైనది.<br>పై అంశమునందు శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, వై.యస్.ఆర్.సి.పి. ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది విధముగా తమ "డిసెంటు నోట్" ను యిచ్చియున్నారు:<br>"జోనల్ డెవలప్‌మెంటు ప్లాన్ ప్రకారం R.S.No.35/2 పార్టు, రామలింగేశ్వర నగర్, పటమటలోని 6069.36 చ.మీ. స్థలమును పబ్లిక్ మరియు సెమీ-పబ్లిక్ ఉపయోగము నుండి నివాస ఉపయోగమునకు మార్చుటకు అర్జీదారులైన శ్రీమతి గిరిజ, భర్త: శ్రీ కె.నాగేశ్వర రావు, M/s.సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ వారి విన్నపముకు నిరసనగా వై.యస్.ఆర్.సి.పి. కార్పోరేటర్ల అసమ్మతి తెలియజేయుచున్నాము". |
| 98/552 | వాయిదా వేయడమైనది. |
| 99/553 | వాయిదా వేయడమైనది. |
| 100/554 | ఆమోదించడమైనది. |
| 101/555 | ఆమోదించడమైనది. |
| 102/556 | ఆమోదించడమైనది. |
| 103/557 | ఆమోదించడమైనది. |
| 104/558 | పరిశీలనార్థము వాయిదా వేయడమైనది. |
| 105/559 | ఆమోదించడమైనది. |
| 106/560 | వాయిదా వేయడమైనది. |
| 107/561 | ఆమోదించడమైనది. |
| 108/562 | వాయిదా వేయడమైనది. |
| 109/563 | ఆమోదించడమైనది. |
| 110/564 | వాయిదా వేయడమైనది. |
| 111/565 | వాయిదా వేయడమైనది. |
| 112/566 | వాయిదా వేయడమైనది. |
| 113/567 | వాయిదా వేయడమైనది. |
| 114/568 | ఆమోదించడమైనది. |
| 115/569 | ఆమోదిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనను పంపుటకు తీర్మానించడమైనది. |
| 116/570 | ఆమోదించడమైనది. |
| 117/571 | ఆమోదించడమైనది. |
| 118/572 | ఆమోదించడమైనది. |
| 119/573 | ఆమోదించడమైనది. |
| 120/574 | ఆమోదించడమైనది. |
| 121/575 | ఆమోదించడమైనది. |

**గౌరవ డిప్యూటీ మేయర్ గారి ప్రకటనతో సాయంత్రము గం.5.20 ని.లకు సమావేశము ముగిసినది.**

సం./- గోగుల వెంకట రమణా రావు,
డిప్యూటీ మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

// నకలు //

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.